జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 6 సంచిక 54 | హైదరాబాద్, డిసెంబరు 19 సోమవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

### విజయవాడ లో బహుజన రాజ్యాధికారం కోసం

## వర్క్ షాప్ ను నిర్వహించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా బహుజనులందరిని ఏకతాటిపైకి తెస్తూ ముందుకు దూసుకెళ్తున్న పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి బహుజన రాజ్యాధికారం అంశం పై విజయవాడ లో వర్క్ షాప్ నిర్వహించింది. విజయవాడ స్నేహ కార్యాలయము లో జరిగిన ఈ వర్క్ షాప్ కు



పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి.అప్పారావు అధ్యక్షత వహించగా, సమావేశంలో పార్స్ నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల. శివ భాగ్య రావు పాల్గొని,మెంటార్స్ /ఫుల్ టైం లీడర్స్ కు దిశానిర్దేశం చేశారు. పార్స్ పై అవగాహన తో మెంబర్షిప్ పెంచాలని,పార్స్ కమిటీలు ఏర్పాటు చేయాలని,అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి పార్స్ ను బలోపేతం చేయాలని కోరారు. బహుజన రాజ్యాధికార సాధనలో ముఖ్య భూమిక పోషించాల్సిన బాధ్యత ,మెంటర్, ఫుల్ టైం లీడర్స్ పై ఉందన్నారు. ఈ వర్క్ షాప్ ను అంబేద్కర్ . కంటెంట్ ఓనర్ నేరెళ్ళ.కోటేశ్వరరావు ప్రారంభించగా, బహుజనులు సమిష్టి కృషి చేసిన' మహనీయుల అంబెద్కర్,పూలే కలలను నిజం చేయాలని పిలుపు నిచ్చారు. అంబెద్కర్ టివి . కంటెంట్ ఓనర్, స్నేహ హెచ్ ఆర్ పద్మా శర్మ పార్స్ మెంబర్ షిప్ ఆన్ లైన్ లో చేసే విధానాన్ని,ఫుల్ టైం లీడర్స్ విధి విధానాలను"పవర్ పాయింట్ ప్రజెంటేషన్" ద్వారా వివరించారు. రాజేంద్రన్"మెంటర్స్" విధులు, ఫైనాన్షియల్ అడ్వైజర్స్ కు విధి విధానాలను వివరించారు. **బాపట్ల పార్లమెంట్ ఇంఛార్జి బాబురావు "ఎం ఎ ఎం (మామ్ )" గురించి వివరిస్తూ ఆయన గళంతో పాటలు పాడి మామ్ గురించి ఆలోచింపజేస్తూ సబికులను ఉత్తేజపరిచారు.** బహుజన రాజ్యాధికారం సాధనకు"మాస్టర్ కీ టివి ఛానల్, ప్రజాపాలన పేపర్ ఉపయోగించు కోవాలని పార్స్ కోశాధికారి గురజాల. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికైన మెంటార్స్, ఫుల్ టైం లీడర్స్, ఫైనాన్షియల్ అడ్వైజర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లకు మెటీరియల్ తో పాటుగా ఐ డి కార్డులను ను అందించారు. ఈ సందర్బంగా ఫైనాన్షియర్ అడ్వయిజర్ లకు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లకు చార్ట్ ను రూపొందించి దాని వివరాలు వెల్లడించారు. **(మిగతా 2లో..)**

# 28 నుంచి రైతుబంధు

**యాసంగి పెట్టుబడిసాయం పంపిణీకి ఆదేశం**

**ఈ నెల 28 నుంచి బ్యాంకు ఖాతాల్లోకి..**

**ఎకరం నుంచి మొదలై చివరి రైతు వరకు..**

**సంక్రాంతి నాటికి పంపిణీ పూర్తికి ఆదేశాలు**

**సీజన్ ప్రారంభంలోనే చేతికి పెట్టుబడి సాయం**

**సాగుకు పెట్టుబడి ఎట్లా అని బెంగపడే పనిలేదు. అదును దాటి పోతుందన్న ఆందోళన అక్కర్లేదు. వంట సీజన్ ప్రారంభానికి ముందే ప్రభుత్వ సాయం ఖాతాలో వడిపోతున్నది. రైతు సంక్షేమాన్ని కొత్తపుంతలు తొక్కించిన రైతుబంధు ద్వారా మరో విడత పెట్టుబడి సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈనెల 28 నుంచి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం కేసీఆర్ అధికారులను ఆదేశించారు.**



హైదరాబాద్, డిసెంబర్ 18 : రాష్ట్ర రైతాంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శుభవార్త చెప్పారు. యాసంగి సీజన్‌కు సంబంధించిన రైతుబంధు పెట్టుబడిసాయాన్ని ఈ నెల 28వ తేదీ నుంచి పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావును సీఎం ఆదేశించారు. ఎప్పటిలాగే ఎకరం నుంచి ప్రారంభించి చివరి రైతు వరకు రైతుబంధు సాయాన్ని అందించనున్నారు. సంక్రాంతి వరకు అర్హులైన ప్రతి రైతు బ్యాంకు ఖాతాలో నిధులు జమ చేయనున్నారు. ఈ సీజన్‌లో సుమారు 66 లక్షల మంది రైతుల కోసం రూ. 7,600 కోట్ల నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గత సీజన్ వరకు రైతుబంధు ద్వారా రూ. 57,881 కోట్లను ప్రభుత్వం కర్షకుల ఖాతాల్లో జమ చేసింది. యాసంగి పంటసాయం కూడా అందితే ఇప్పటివరకు రైతులకు అందించిన రైతుబంధు నిధుల మొత్తం రూ. 65వేల కోట్లు దాటుతుంది.

**కొత్తగా లక్ష మంది రైతులు**

రైతుబంధు పంపిణీకి సీఎం కేసీఆర్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిన నేపథ్యంలో ఇందుకు సంబంధించి వ్యవసాయ, ఆర్థికశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. రైతులకు సంబంధించిన వివరాలను నేడు లేదా రేపు రెవెన్యూ శాఖ (సీసీఎల్ఏ) నుంచి వ్యవసాయశాఖ సేకరించనున్నది. ఆ తర్వాత ఈ సీజన్‌కు ఎంతమంది రైతులు అర్హులనే విషయంలో స్పష్టత రానున్నది. గత సీజన్‌తో పోల్చితే ఈ సీజన్‌లో మరో లక్ష మంది రైతులు పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. క్రయవిక్రయాలు, విభజన, న్యాయపరమైన చిక్కుల పరిష్కారంతో మరిన్ని భూములకు రైతుబంధు వర్తిస్తుందని.. తద్వారా అర్హుల సంఖ్య పెరుగుతుందని చెప్తున్నారు. వానకాలంలో 64.99 లక్షల మంది రైతులకు రూ. 7,433.13 కోట్ల నిధులను రైతుబంధు కింద పంపిణీ చేసింది. అయితే ఈసారి 66 లక్షల మంది రైతులు అర్హులయ్యే అవకాశమున్నదని, వారికి రైతుబంధు పంపిణీ కోసం రూ. 7,600 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అంటే గత సీజన్‌తో పోల్చితే రాష్ట్ర ప్రభుత్వం మరో రూ. 200 కోట్లు అదనంగా వెచ్చిస్తుండటం విశేషం. ఏటా రైతుల సంఖ్యతోపాటు రైతుబంధు నిధుల మొత్తం కూడా పెరుగుతూ వస్తున్నది. **(మిగతా 2లో..)**

# ముదిరిన లొల్లి

**టీ కాంగ్రెస్‌లో పాకాన పడిన పదవుల పంచాయితీ**

**టీపీసీసీ పోస్టులకు సీతక్క సహా 12 మంది రాజీనామా**

**లేఖను ఠాగూర్‌కు పంపిన రేవంత్ వర్గం నేతలు**

**ఉత్తమ్‌పై మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ తీవ్ర విమర్శలు**



హైదరాబాద్, డిసెంబరు 18: తెలంగాణ కాంగ్రెస్‌లో పంచాయితీ ముదిరి పాకాన పడింది. టీపీసీసీ నూతన కమిటీల్లో టీడీపీ నుంచి వచ్చినవారికే ప్రాధాన్యం ఇచ్చారన్న సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తదితర సీనియర్ నేతల ఆరోపణలపై రేవంత్‌రెడ్డి వర్గం తీవ్రంగా స్పందించింది. ఎమ్మెల్యే సీతక్క సహా టీడీపీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన 12 మంది నేతలు పీసీసీ కమిటీల్లో తమ పదవులకు ఆదివారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్కం ఠాగూర్‌కు పంపారు. అమరుల ప్రాణత్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో టీఆర్ఎస్ ప్రజావ్యతిరేక పాలనపై తాము టీడీపీలో ఉన్నప్పుడే రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాజీలేని పోరాటం చేశామని లేఖలో వారు గుర్తు చేశారు. అప్పటి రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో టీఆర్ఎస‌ను గద్దె దింపడానికి మరింత బలమైన పోరాటాన్ని నిర్మించడం అవసరమని భావించామన్నారు. కేసీఆర్ వ్యతిరేక రాజకీయ పునరేకీకరణ ద్వారానే అది సాధ్యమని, దానికి కాంగ్రెస్ పార్టీయే సరైన వేదిక అని నిర్ణయానికి వచ్చి, తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ నాయకత్వంలో పని చేయడం గౌరవంగా భావించి.. రాహుల్‌గాంధీ ఆహ్వానం మేరకు రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఆరేళ్ల కిందట పార్టీలో చేరామని పేర్కొన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన నాయకత్వంలోనూ, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి సారథ్యంలోనూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమన్న స్పృహతోనే వ్యవహరిస్తున్నామని తెలిపారు. తమకు పదవులు రాలేదన్న అసంతృప్తి గానీ, గుర్తింపు కోసం ఆరాటం గానీ ఏనాడూ ప్రదర్శించలేదని, వచ్చిన తెలంగాణలో ప్రజలు మెచ్చిన పాలన ఉండాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ జెండాను మోస్తున్నామని వివరించారు.

**అధికార పార్టీ వేధించినా లొంగలేదు..**

అధికార పక్షం తమపై కక్షసాధింపునకు పాల్పడుతున్నా, కేసులతో వేధిస్తున్నా..

**(మిగతా 2లో..)**

# ప్రారంభోత్సవానికి ముందే కుప్పకూలిన వంతెన




బీహార్‌లోని బెగుసరాయ్‌లో గండక్ నదిపై నిర్మించిన 206 మీటర్ల పొడవైన వంతెన కుప్ప కూలింది. బ్రిడ్జి ముందు బాగం కూలి నదిలో పడిపోయింది. ప్రారంభోత్సవానికి ముందే చోటు చేసుకున్న ఈ ఘటనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రూ. 13 కోట్ల వ్యయంతో బ్రిడ్జి నిర్మాణం జరిగింది. నబార్డ్ పథకం కింద బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. అయితే యాక్సస్ రోడ్డు లేకపోవడంతో బ్రిడ్జి ప్రారంభోత్సవానికి నోచుకోలేదు. కొద్దిరోజుల క్రితమే బ్రిడ్జి ముందు భాగంలో పగుళ్లను గుర్తించారు. డిసెంబర్ 15న ఈ విషయంపై అధికారులకు లేఖ రాయడం జరిగింది. అయితే ఈలోపే బ్రిడ్జి ముందు భాగం కుప్పకూలింది. అచహూక్ గండక్ ఘాట్ నుంచి ఆక్రిత టోల చౌకి, బిషన్‌పూర్ మధ్య ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని 2016లో ప్రారంభించి 2017లో పూర్తి చేశారు.

# బాల్యానికి రక్షణ కల్పిద్దాం

**బాధితులకు అండగా ఉండాలి**

**హైకోర్టు సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్**

**వరంగల్‌లో పోక్సో కోర్టు ఏర్పాటు అభినందనీయం: కైలాష్ సత్యార్థి**



వరంగల్, డిసెంబర్ 18 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): ప్రతిఒక్కరూ బాల్యాన్ని పూర్తిగా అనుభవించేలా చిన్నారులకు రక్షణ కల్పించాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చెప్పారు. లైంగికదాడుల బాధితులకు న్యాయం అందించడంతోపాటు వారిని మానసికంగా పూర్వస్థితికి తీసుకురావడం చాలా ముఖ్యమని అన్నారు. సమాజంలో నైతికతకు, చట్టానికి మధ్య అంతరం నిరంతరం కొనసాగుతున్నదని చెప్పారు. చట్టం ప్రకారం ఆడ, మగ సమానమని, సమాజంలోనూ, నైతికంగా ఇలాంటి పరిస్థితి ఉండాలని అన్నారు. వరంగల్-హనుమకొండ జిల్లాల కోర్టు భవనాన్ని జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ఆదివారం సందర్శించారు. ఆధునీకరించిన పోక్సో కోర్టును పరిశీలించారు. అనంతరం జ్యుడీషియరీ ప్రోగ్రాంలో ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలన కోసం చట్టాలు తెచ్చి అమలు చేస్తున్నా అవి ఇంకా కొనసాగుతున్నాయన్నారు. లైంగికదాడులకు గురైన బాధితులు గతంలో బయటికి చెప్పుకొనేవారు కాదని, ఇప్పుడు న్యాయం కోసం వస్తున్నారని చెప్పారు. పోక్సో చట్టం కేసులలో బాధితుల పేర్లను వెల్లడించవద్దని అందరికీ సూచించారు. వరంగల్‌లో పోక్సో ప్రత్యేక కోర్టు నిర్మాణం అభినందనీయమని, అన్ని జిల్లాల్లోనూ ఇలాంటివి పూర్తి చేసేలా జస్టిస్ నవీన్‌రావు చొరవ తీసుకోవాలని కోరారు.

వేగంగా న్యాయ ప్రక్రియ : కైలాశ్ సత్యార్థి

పిల్లలపై అఘాయిత్యాలను, వేధింపులకు ముగింపు పలికేలా అందరం కలిసి పనిచేయాలని నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి సూచించారు.

**(మిగతా 2లో..)**

**పూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**

**అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)**

(A Unit of JAC Regn. No. 1047 of 2016)

Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004

https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా!

జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,పూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్ధించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యాంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది. ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు. అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

# 28 నుంచి రైతుబంధు

(మొదటిపేజీ తరువాయి)

**రూ.65 వేల కోట్లు దాటనున్న సాయం**

దేశ విదేశాల్లో ఎక్కడా లేనివిధంగా రైతులకు పెట్టుబడి సాయం అందించాలనే ఉద్దేశంతో తొలిసారిగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు పథకం అప్రతిహతంగా కొనసాగుతున్నది. 2018 వానకాలం నుంచి ప్రారంభమై ఈ పథకం ప్రస్తుత యాసంగితో 10వ విడతను చేరుకుంటున్నది. గత వానకాలం వరకు 9 విడతల్లో ఏకంగా రూ. 57,881 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం గమనార్హం. యేట 65 లక్షల మంది రైతులు ఈ పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. ఇక ఈ యాసంగి సీజన్‌తో రైతుబంధు పెట్టుబడి సాయం రూ. 65,481 కోట్లకు చేరనుంది.

**సీజన్‌కు ముందే పెట్టుబడి సాయం**

'పంట పెట్టుబడి కోసం రైతులు ఇబ్బందులు ఎదుర్కోవద్దు. ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించే పరిస్థితి రావొద్దు. అందుకే సాగు ప్రారంభానికి ముందే వారి ఖాతాల్లో రైతుబంధు పెట్టుబడి సాయం జమ చేస్తున్నం'.. రైతుబంధు ఉద్దేశానికి సంబంధించి పలు సందర్భాల్లో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యలివి. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వానికి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. రైతులు ఇబ్బంది పడొద్దనే ఉద్దేశంతో సీజన్ ప్రారంభానికి ముందే పంట పెట్టుబడి సాయం అందిస్తున్నారు. యాసంగి సీజన్ ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న నేపథ్యంలో అవసరమైన విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు, దుక్కులకు, పలు సాగు అవసరాలకు రైతుబంధు నిధులు అక్కరకొస్తున్నాయి.

**రైతుబంధుకు కేంద్రం అడ్డంకులు**

ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతులకు పెట్టుబడి సాయం అందించి, వారిని ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే.. అన్నదాతలకు రైతుబంధు అందకుండా కేంద్రం కుట్రలు చేస్తున్నది. కేంద్రం నుంచి రాష్ట్రానికి న్యాయపరంగా దక్కాల్సిన నిధులను కూడా ఇవ్వకుండా రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నది. వివిధ రూపాల్లో రాష్ట్రానికి హక్కుగా రావాల్సిన రూ.40 వేల కోట్లు రాకుండా కేంద్రం తొక్కి పెడుతున్నది. ఈ విధంగా కేంద్రం ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురి చేస్తున్నప్పటికీ రైతుల సంక్షేమం, వ్యవసాయరంగ అభివృద్ధి విషయంలో ఎన్ని కష్టాలెదురైనా రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వెనుకంజ వేయడం లేదు. ఓవైపు కేంద్రం కక్ష సాధింపు, మరోవైపు ఆర్థిక పరమైన ఇబ్బందులతో అనేక కష్టాలెదురైనా రాజీపడకుండా రైతులకు టంఛన్‌గా రైతుబంధు నిధులను ప్రభుత్వం విడుదల చేస్తున్నది.

## కొత్త కార్యవర్గంపై కసరత్తు

హైదరాబాద్, డిసెంబర్ 18:తెలంగాణ సీఎం సీఎం కేసీఆర్ ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ చేరుకున్నారు. ఢిల్లీ 5 ఎస్పీ మార్గ్ లో మొన్న ప్రారంభమైన పార్టీ జాతీయ కార్యాలయాన్ని శుక్రవారం నాడు బి ఆర్ ఎస్ అధినేత,సీఎం కేసిఆర్ గారు సందర్శించారు.కార్యాలయ మొదటి రెండో అంతస్థుల్లో, ఏర్పాటు చేసిన కాన్ఫరెన్స్ హల్ ను, పలువురికి కేటాయించిన చాంబర్లను, కలియతిరిగి పరిశీలించారు. ఈ సందర్భంగా, పలు సూచనలు చేశారు. తర్వాత తనను కలిసేందుకు అక్కడికి చేరుకున్న బి ఆర్ ఎస్ నేతలు,కార్యకర్తలు అభిమానులను కలిశారు. మూడు రోజుల కింద పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన కేసీఆర్.. శ్రేణులకు అందుబాటులో ఉన్నారు. మూడు రోజులూ సర్దార్‌పటేల్ రోడ్ గులాబీ శ్రేణులతో కిటకిటలాడింది. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు నాయకులు, కార్యకర్తలు, దేశం నలుమూలల నుంచీ అభిమానులు పోటెత్తారు. తన వద్దకు వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ రంగాల ప్రతినిధులతో సీఎం కేసీఆర్ ముచ్చటించారు. తనను కలిసి శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన ప్రతి అభిమాని, కార్యకర్తను పేరుపేరునా పలకరించి, వారితో కేసీఆర్ ఫొటోలు దిగారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇతర రాష్ట్రాల నుంచి మద్దతు లభించింది. ఉత్తరప్రదేశ్, హర్యానా, ఒడిశా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఢిల్లీ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు.. కేసీఆర్‌ను కలిసి తాము బీఆర్ఎస్‌తో కలిసి పనిచేయటా నికి సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఏపీ విశాఖపట్నంకు చెందిన గోవింద రావు బృందం కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపింది. తాము బీఆర్ఎస్‌తో కలిసి పనిచేస్తామని సీఎం కేసీఆర్‌కు చెప్పారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ దేశంలో గుణాత్మక మార్పులు తీస్తుందనే సంపూర్ణ విశ్వాసం తమకు ఉన్నదని తెలంగాణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు పుటం పురుషోత్తం ప్రకటించారు. పార్టీ శ్రేణులను కలవడం తప్పితే..కేసీఆర్ కీలక సమావేశాలు నిర్వహించలేదు. కొన్ని ఉత్తరాది రాష్ట్రాల కన్వీనర్లను ప్రకటించాలని అనుకున్నా.. ప్రకటన చేయలేదు. రైతు విభాగానికి మాత్రం అధ్యక్షుడ్ని ప్రకటించారు. మరోసారి కేసీఆర్ ఢిల్లీ పర్యటన ఎప్పుడు ఉంటుందో స్పష్టత లేదు. ఓ బహిరంగసభ పెడితే కానీ బీఆర్ఎస్ ప్రజల్లోకి వెళ్లదన్న వాదన వినిపిస్తోంది.ఆ అంశంపై కేసీఆర్ దృష్టి పెట్టే అవకాశం ఉంది. దక్షిణాదిలోనూ బహిరంగసభలు పెట్టేందుకు కేసీఆర్ కసరత్తు చేస్తున్నారని కొంత కాలంగా ప్రచారం జరుగుతోంది. అలాగే బీఆర్ఎస్ కార్యవర్గాన్ని కూడా కేసీఆర్ నియమించాల్సి ఉంది. దీనిపై కసరత్తును ఆయన హైదరాబాద్‌లోనే నిర్వహిస్తారని భావిస్తున్నారు.

# ముదిరిన లొల్లి

(మొదటిపేజీ తరువాయి)

తాము ఎక్కడా రాజీ పడలేదని లేఖలో కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. గడిచిన ఆరేళ్లుగా కాంగ్రెస్ కోసం పని చేస్తున్న తమ సేవలను అధిష్ఠానం గుర్తించి.. ఇటీవల ప్రకటించిన పీసీసీ కమిటీల్లో తమకు పదవులు కట్టబెట్టిందన్నారు. ఈ పదవులు తమ బాధ్యతను మరింత పెంచాయనే తాము భావించామని తెలిపారు. కానీ, పార్టీ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, మధుయాష్కీగౌడ్, ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ప్రేంసాగర్‌రావు, కోదండరెడ్డి.. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నివాసంలో శనివారం సమావేశమైన తర్వాత మీడియాతో మాట్లాడుతూ పీసీసీ కమిటీలో 50 శాతానికిపైగా టీడీపీ నుంచి వచ్చిన వారితో నింపేశారంటూ ఆరోపించారని ఠాగూర్ దృష్టికి తెచ్చారు. గత ఆరేళ్లుగా పార్టీ కోసం పని చేస్తున్న తమకు పదవులు ఇవ్వడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారన్నారు. తమకు పదవులు ఇవ్వడమే పెద్ద నేరం అన్నట్టుగా వారు మాట్లాడటం బాధ కలిగించిందని తెలిపారు. టీఆర్ఎస్ పాలనతో విసిగి పోయిన ప్రజలు ఈసారి కాంగ్రెసకు అవకాశం ఇవ్వాలని భావిస్తున్నారని, ఈ తరుణంలో తమలో తాము విమర్శలు చేసుకోవడంపై ప్రజల్లో అసహనం వ్యక్తమవుతోందని పేర్కొన్నారు. పార్టీలో ఐక్యత లేదని ప్రజలు భావిస్తున్నారని, జనంలో కాంగ్రెస్ పట్ల ఉన్న సానుకూలతను చిల్లర పంచాయితీలతో తామే పాడు చేసుకుంటున్నామన్న అభిప్రాయం ఉందని తెలిపారు. ఈ పరిణామాలు కార్యకర్తల్లో గందరగోళానికి కారణమవుతున్నాయని తెలిపారు.

పంచాయితీలతో పార్టీకి నష్టం..

పదవుల పేరుతో పంచాయితీలు పెట్టుకోవడం పార్టీకి నష్టం చేస్తుందని, ఐక్యంగా పోరాడి టీఆర్ఎసను ఓడించాలని, తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ రుణం తీర్చుకోవాలని లేఖలో కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. ఈ లక్ష్యసాధనకు పదవులే అక్కర్లేదని తాము భావిస్తున్నామని తెలిపారు. "విమర్శలు చేస్తున్న సీనియర్ నేతలకు కేసీఆర్‌పై పోరాటానికి మా పదవులే అడ్డమయితే వాటిని వదులుకోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రజల పక్షాన రాజీలేని పోరాటం చేయాల్సిన అవసరం ఉంది. ఏఐసీసీ మాకు ఇచ్చిన పదవులకు రాజీనామా చేయడం ద్వారా ఈ వివాదానికి ముగింపు పలికి, ప్రజా సమస్యలపై పోరాటానికి నాంది పలకాలని భావిస్తున్నాం. పీసీసీ కమిటీలో మా పదవులకు రాజీనామా సమర్పిస్తున్నాం" అని పేర్కొన్నారు. నికార్సైన కార్యకర్తలుగా పార్టీ గెలుపు కోసం పని చేస్తామన్నారు. రాజీనామా లేఖపై కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు సీతక్క, వేం నరేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సీహెచ్. విజయ రమణారావు, దొమ్మాటి సాంబయ్య, జంగయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శులు సుభాషరెడ్డి, చారుగొండ వెంకటేష్, పటేల్ రమేషరెడ్డి, సత్తు మల్లేష్, చిలుక మధుసూధన్‌రెడ్డి, శశికళా యాదవరెడ్డి సంతకాలు చేశారు.

కార్యవర్గ సమావేశానికి సీనియర్ల డుమ్మా

రేవంత్ టార్గెట్‌గా కార్యాచరణపై కసరత్తు చేస్తున్న సీనియర్ నేతలు.. గాంధీభవన్‌లో ఆదివారం జరిగిన టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశానికి డుమ్మా కొట్టారు. జనవరి 24న ముగియనున్న రాహుల్ భారత్ జోడో కార్యక్రమానికి కొనసాగింపుగా జనవరి 26 నుంచి రెండు నెలలపాటు దేశ వ్యాప్తంగా హాత్‌సే హాత్ జోడో యాత్ర కార్యక్రమాన్ని ఏఐసీసీ ప్రకటించింది.

ఈ కార్యక్రమాన్ని తెలంగాణలో ఎలా జరపాలన్నదానిపై నిర్వహించిన సమావేశానికి భట్టివిక్రమార్క, ఉత్తమ్, మధుయాష్కీ, జగ్గారెడ్డి, మహేశ్వర్‌రెడ్డి తదితర అసంతృప్త నేతలు గైర్హాజరయ్యారు. ఇదే సమయంలో సీనియర్ నేతలపై రేవంత్ వర్గం ఫైర్ కావడం, టీడీపీ నుంచి వచ్చిన నేతలు రాజీనామా అస్త్రం సంధించిన నేపథ్యంలో ఈ నెల 20న మహేశ్వర్‌రెడ్డి నివాసంలో జరగనున్న సీనియర్ నేతల సమావేశం ఆసక్తికరంగా మారింది.

## బాల్యానికి రక్షణ కల్పిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పిల్లలపై అఘాయిత్యాల కేసుల పరిష్కార ప్రక్రియ వేగంగా జరుగాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు. ప్రత్యేక కోర్టుల కోసం ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నాయిగానీ ఖర్చు చేయడంలేదని విమర్శించారు. వరంగల్ కోర్టును మాడల్‌గా పరిగణనలోకి తీసుకొని ప్రత్యేక కోర్టుల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. పిల్లలపై వేధింపుల కేసుల పరిష్కారంలో వరంగల్ కోర్టు మెరు గ్గా ఉన్నదని, ఇక్కడ 256 కేసులు నమోదైతే 146 పరిష్కరించారని, 14 కేసుల్లో దోషులకు శిక్ష పడిందని చెప్పారు. దేశవ్యాప్తంగా ఇలాంటి కేసులు రెండు లక్షలు (92.6 శాతం) పెండింగ్‌లో ఉన్నాయని, కానీ వరంగల్ కోర్టులో 40 శాతం కేసులే పెండింగ్ ఉన్నాయని తెలిపారు. దేశవ్యాప్తంగా 2.5 శాతం కేసుల్లో మాత్రమే దోషులకు శిక్ష పడిందని గుర్తు చేశారు.

ఉత్తమ రాష్ట్రం తెలంగాణ: బోయినపల్లి

బాలల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమంలో తెలంగాణ దేశంలోనే ఉత్తమంగా ఉన్నదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. ఎనిమిదేండ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో కొత్త మార్గాన్ని చూపిందని తెలిపారు. మౌలిక వసతుల కల్పనలో వరంగల్ కోర్టు కాంప్లెక్స్ దేశంలోని అన్ని కోర్టులకు స్ఫూర్తిగా నిలిచిందని, అన్ని జిల్లాలకు ఇది మాడల్ కోర్టు అని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీ నవీన్‌రావు అన్నారు. ఇక్కడి పోక్సో కోర్టును బాగా నిర్వహిస్తున్నారని అభినందించారు. కోర్టుకు వచ్చే వారి కోసం రూ.5 భోజనం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రశంసించారు. కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ కలెక్టర్లు రాజీవ్‌గాంధీ హనుమంతు, గోపి, జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కోకా రాధాదేవి, రాష్ట్ర న్యాయ శాఖ కార్యదర్శి నందికొండ నర్సింగరావు, ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయభాస్కర్, తెలంగాణ బార్ కౌన్సిల్ మెంబర్ బీ జయాకర్, దుస్స జనార్దన్, వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్‌మోహన్, ప్రధాన కార్యదర్శి జీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 2023లో 9 రాష్ట్రాలకు ఎన్నికలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 18:2023లో దేశంలోని 9 రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వివిధ రాష్ట్రాల్లో అన్నిరాజకీయ పార్టీలకు ఇది చాలా బిజీ టైమ్ అని చెప్పవచ్చు. ఇందులో తెలంగాణ రాష్ట్రం కూడా ఉంది. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగనుండగా.. దీనికి ముందు జరిగే అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆసక్తికరంగా మారనున్నాయి. ముఖ్యంగా వచ్చే ఏడాది తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కేంద్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు సై అంటున్న ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావుకు ఎన్నికల్లో తగిన సమాధానం చెప్పేందుకు బీజేపీ పెద్ద ఎత్తున వ్యూహం రచిస్తోంది. అదే స్థాయిలో ఢీ కొట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ పెట్టి జాతీయ స్థాయిలో దూసుకుపోయేందుకు రెడీ అవున్నారు సీఎం కేసీఆర్. ఇదిలావుంటే, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో కొత్త సంవత్సరం మొదటి నెలలో ఎన్నికలు జరగనున్నాయి. 9 రాష్ట్రాల ఎన్నికలు ఉన్నందున వచ్చే ఏడాది జాతీయ పార్టీల నేతలు బిజీబిజీగా ఉండే అవకాశం ఉంది.2023లో మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్, తెలంగాణ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అయితే అన్ని అనుకున్నట్లుగానే జరిగితే జమ్ము కశ్మీర్‌లో కూడా ఈ తొమ్మిది రాష్ట్రాలతో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది.మేఘాలయ (60) అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మార్చి నెలలో రాష్ట్రంలో ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. నాగాలాండ్‌లోని 60 స్థానాలకు కూడా మార్చి నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగాలి. 60 మంది సభ్యుల త్రిపుర శాసనసభకు కూడా మార్చి 2023లో ఎన్నికలు జరగాల్సి ఉంది. కర్ణాటకలోని 224 అసెంబ్లీ నియోజకవర్గాలకు మే నెలలో ఎన్నికలు జరగాలి. రాజకీయ పార్టీలు ఇప్పటికే సన్నాహాలు ప్రారంభించాయి. ఛత్తీస్‌గఢ్‌లో 90 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2023 చివరి నాటికి ఈ రాష్ట్రంలో ఎన్నికలు జరగాలి. 230 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్న మధ్యప్రదేశ్‌కు కూడా జనవరి నెలలోనే ఎన్నికలు జరగాలి. 40 స్థానాలున్న మిజోరం రాష్ట్రంలో కూడా డిసెంబర్ నెలలో ఎన్నికలు జరగనున్నాయి. 200 మంది సభ్యులున్న రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికలు కూడా జనవరిలోనే జరగాలి. 119 స్థానాలున్న తెలంగాణాలో కూడా డిసెంబర్‌లోనే ఎన్నికలు జరగనున్నాయి.జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో కూడా ఎన్నికలు జరగాల్సి ఉంది. కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన తర్వాత తొలిసారిగా రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయి.వచ్చే ఏడాది జరగనున్న ఎన్నికలు కాంగ్రెస్ పార్టీకి బిగ్ సవాల్ అని చెప్పవచ్చు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఎన్నికలు జరిగితే ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఆ పార్టీపై ఉంది. ఇప్పటికే భారత్ జోడో యాత్ర పేరుతో ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ పాద యాత్ర చేస్తున్నారు. అలాగే మల్లికార్జున ఖర్గే కాంగ్రెస్ అధ్యక్షుడయ్యాక సొంత రాష్ట్రం కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఖర్గేకు ఈ ఎన్నికలు పెద్ద పరీక్ష అని చెప్పాలి. ఎందుకంటే ఇక్కడ బీజేపీ అధికారంలో ఉంది. 2024లో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నందున ఈ ఎన్నికలు బీజేపీకి కీలకం. దేశంలో మళ్లీ అధికారంలోకి రావాలంటే బీజేపీ వివిధ రాష్ట్రాల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల్లోనూ అది పార్టీకి ఉపయోగపడుతుంది. వచ్చే ఏడాది 9 రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనుండగా.. వివిధ రాజకీయ పార్టీల భవితవ్యం తేలనుంది. పలు రాష్ట్రాల రాజకీయ నేతల భవిష్యత్తు కూడా ఎన్నికలపైనే ఆధారపడి ఉంది.

## ఒకే ఇల్లు... రెండు రాష్ట్రాలలో

అదిలాబాద్, డిసెంబర్ 18:ఆ ఇల్లు మామూలు ఇల్లు కాదండోయ్. ఎందుకు అనుకుంటున్నారా... ఆ ఇంటి వంటగది తెలంగాణ రాష్ట్రంలో ఉంటే పడకగది మాత్రం మహారాష్ట్రలో ఉంది. ఇదేంటి ఒక రాష్ట్రంలో కిచెన్, మరో రాష్ట్రంలో బెడ్ రూం... అంతా అబద్ధం అనుకుంటున్నారు కదా. నిజమండీ. ఆ ఇల్లు సగ భాగం తెలంగాణలో ఉంటే మరో సగ భాగం మహారాష్ట్రలో ఉంది. వినడానికి విచిత్రంగా ఉన్న ఈ ఇల్లు స్టోరీఏంటి , రెండు రాష్ట్రాలకు చెందినది ఎలా అయిందో మనం ఇప్పుడు తెలుసుకుందాం. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులో ఉన్న చంద్రాపూర్ జిల్లా సిమావర్తి జీవతి తహసీల్ పరిధిలోని మహారాజగూడ గ్రామంలో ఈ ఇల్లు ఉంది. మొత్తం 8 గదులు ఉండగా... ఇందులో నాలుగు గదులు తెలంగాణలో, మరో నాలుగు గదులు మహారాష్ట్రలో ఉన్నాయి. వంటగది తెలంగాణలో ఉండగా, పడక గది, హాలు మాత్రం మహారాష్ట్రలో ఉన్నాయి. 1969లో మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదం నెలకొంది. అయితే దీన్ని అధికారికంగా పరిష్కరించనప్పటికీ మళ్లీ సమస్య ఏర్పడింది. దీంతో రెండు రాష్ట్రాల మధ్య సరిహద్దు గీశారు. దీంతో ఈ ఇల్లు సగభాగం తెలంగాణలో, మరోసగం మహారాష్ట్రలో కలిసింది. సుద్దముక్కతో గీసి మరీ ఈ ఇంటికి సరిహద్దును గీశారు. ప్రస్తుతం ఈ ఇంట్లో మొత్తం 13 మంది సభ్యులు ఉంటున్నారు. కుటుంబ పెద్ద ఉత్తమ్ పవార్ తమ ఇంటి స్పెషాలిటీ గురించి మాట్లాడారుఇలా తమ ఇల్లు రెండు రాష్ట్రాలకు చెందడం వల్ల తమకు ఎలాంటి సమస్యా రాలేదని ఉత్తమ్ పవార్ వివరించారు. తాము రెండు రాష్ట్రాల్లో ఆస్తి పన్నులు చెల్లిస్తున్నట్లు.. అలాగే రెండు రాష్ట్రాల పథకాలను తాము వినియోగించుకున్నట్లు చెప్పారు. అలాగే ఆ ఇంట్లో వాహనాలకు రెండు రాష్ట్రాల రిజిస్ట్రేషన్ నెంబర్లు ఉండటం గమనార్హం. అయితే ఈ వార్త తెలుసుకున్న ప్రతీ ఒక్కరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇంటి ఫొటోలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఒక్కొక్కరూ ఒక్కో విధంగా స్పందిస్తున్నారు. రెండు రాష్ట్రాల మధ్య సెకన్లలో ప్రయాణం చేయొచ్చని ఓ నెటిజన్ కామెంట్ చేశాడు. మరో వ్యక్తి రెండు రాష్ట్రాల పథకాలను ఏక కాలంలో అనుభవిస్తున్న అదృష్ట కుటుంబం అంటూ మరో వ్యక్తి తెలిపాడు. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దుల్లోని 14 గ్రామాలకు సంబంధించి రెండు రాష్ట్రాల మధ్య వివాదం జరుగుతోంది. 2019 ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం అధికారులు... ఈ 14 గ్రామాలను ఏదో ఒక రాష్ట్రంలో మాత్రమే కలుపుకోవచ్చని ప్రకటించారు. కానీ గ్రామస్థులు మాత్రం ఇందుకు ఏమాత్రం ఒప్పుకోలేదు. ఈ 14 గ్రామాల క్లస్టర్ లో మహారాజ్ గూడ, ముకడంగూడ, పారండోలి, పారండోలి తండా, కోత, లెండిజాల, శంకర్ లోడి, పద్మావతి, అంతాపూర్, ఇందిరానగర్, యేసాపూర్, పలాసగూ, భోలాపత్తర్, లెండిగూడ ఉన్నాయి. అయితే సుప్రీంకోర్టు మహారాష్ట్రకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నప్పటికీ.. తెలంగాణ మాత్రం ఆ గ్రామాలు తమవేనని వాదిస్తున్నాయి.

## జాంబివైరస్‌లా కరోనా!

టోక్యో, డిసెంబర్ 18: ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ గురించిన ఓ భయంకర వాస్తవం తాజా అధ్యయనాల్లో వెలుగులోకి వచ్చింది. కొవిడ్‌తో కన్నుమూసినవారి మృతదేహం నుంచి పోస్టుమార్టం నిర్వహించిన 17 రోజుల వరకూ జాంబి వైరస్‌లా కరోనా మహమ్మారి ఇతరులకు వ్యాపించే ప్రమాదం ఉన్నదని జపాన్ పరిశోధకులు గుర్తించారు. మృతదేహం ముక్కు, ఊపిరితిత్తుల్లో ఉన్న కొవిడ్.. పోస్టుమార్టానికి ఉపయోగించిన వాయువుల ద్వారా బతికి ఉన్నవారికి వ్యాపిస్తున్నట్టు తేల్చారు. ఎలుకలపై పరిశోధన నిర్వహించి దీన్ని గుర్తించారు. దీనివల్ల సామాన్య జనానికి పెద్దగా ప్రమాదం లేకున్నా, పోస్టుమార్టం నిర్వహించే సిబ్బందికి కరోనా సోకే ప్రమాదం అధికంగా ఉన్నదని తేల్చారు. అలాగే, మృతదేహంపై పడి రోదించే కుటుంబ సభ్యులు, బంధువులకూ ఈ ముప్పు ఉన్నట్టు కనుగొన్నారు. కరోనాతో మృతిచెందినవారి చెవులు, ముక్కు, పురీషనాళాన్ని కాటన్‌ప్యాడ్స్‌తో కవర్ చేస్తే ఈ ముప్పునుంచి బయటపడొచ్చని పరిశోధకులు సూచించారు.

## ఎల్లకొండకు రానున్న ఎమ్మెల్యే సీతక్క: మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్



వికారాబాద్ బ్యూరో 18 డిసెంబర్ ప్రజా పాలన : ఊరడమ్మ విగ్రహం మూర్తి ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే సీతక్క సోమవారం రానున్నారని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కొండల్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్, మాజీ ఎంపీ మల్లు రవి, టిపిసిసి సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, జిల్లా, నియోజకవర్గం, మండల నాయకులు వస్తున్నారని వివరించారు. గ్రామ దేవత విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగస్వాములుగుటకు రానున్నారని స్పష్టం చేశారు. అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు సదా గ్రామ ప్రజలకు రక్షణ కవచంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామదేవత ఊరడమ్మ కు మొక్కులు చెల్లించుకుని పూజా పూజా కైంకర్యాలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి ఎల్లకొండ గ్రామ ప్రజలతోపాటు చేవెళ్ల నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ పార్టీ సహకార సంఘం చైర్మన్, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, జిల్లా నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్ యుఐ నాయకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు.

## అయ్యప్ప మహా పడిపూజలలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు



మేడిపల్లి, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): రామంతాపూర్ డివిజన్ బాలకృష్ణ నగర్,సత్యానగర్లో అయ్యప్ప మహపడి పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు.

## చీమల్ దరి గ్రామంలో మీతో నేను

### గ్రామ సర్పంచ్ నాసన్ పల్లి నర్సింహారెడ్డి



వికారాబాద్ బ్యూరో 18 డిసెంబర్ ప్రజా పాలన : గ్రామంలోని అపరిష్కృత సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొనుటకు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మీతో నేను కార్యక్రమంలో భాగంగా మంగళవారం చీమల్ దరి గ్రామానికి రానున్నారని గ్రామ సర్పంచ్ నాసన్ పల్లి నర్సింహారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ఆర్థికంగా సహకారం అందించాలని కోరుతానని అన్నారు. దీర్ఘకాలిక అపరిష్కృత సమస్యలను పరిష్కరించేందుకు సహకారం అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అనునిత్యం తపిస్తున్న వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ కు ఘన స్వాగతం పలుకుతామని విశ్వాసం వ్యక్తం చేశారు.

## బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా మేరు కులస్తుల సంక్షేమానికి సహకారం అందిస్తాం: బండారు లక్ష్మారెడ్డి



మేడిపల్లి, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):ఉప్పల్ నియోజకవర్గంలోని మేరు కులస్తుల సంక్షేమానికి బీఎల్ఆర్ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు అందిస్తామని ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు లక్ష్మారెడ్డి తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గం మేరుకుల సంక్షేమ సంఘం కొత్త సంవత్సర (2023) క్యాలెండర్ ను బండారు లక్ష్మారెడ్డి ఆవిష్కరించారు.నియోజకవర్గంలో వెనుకబడిన మేరు కుల ప్రజలకు విద్య ,వైద్యం, ఉపాధి అవకాశాలను తన ట్రస్ట్ ద్వారా అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేరు కుల సంక్షేమ సంఘం అధ్యక్షులు శనిగారం రాము, ప్రధాన కార్యదర్శి మునిగాల సతీష్ కుమార్, కోశాధికారి సింగు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి వరద బాధితుల ర్యాలీ, గోదావరిలో జల దీక్ష విజయవంతం



బూర్గంపాడు ( ప్రజా పాలన. ).భద్రాద్రికొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక లో గోదావరి వరద బాధితులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గోదావరి నదిలో జలదీక్ష నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.2022 జూలై 17న ముఖ్యమంత్రి బాధితులకు ఇచ్చిన శాశ్వత పరిష్కారం హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బూర్గంపహాడ్ మండలం సారపాక ,కృష్ణ సాగర్ పరిసర ప్రాంతాలలోని ప్రభుత్వ భూమిని శాశ్వత ఇంటి స్థలాలకు కేటాయించాలని, పినపాక ,భద్రాచలం నియోజకవర్గంలోని ఇండ్లు లేని నిరుపేదలను గుర్తించి ప్రభుత్వం డబుల్ బెడ్ రూం కట్టించాలని దీక్ష లో కోరారు.రెవిన్యూ ,ఫారెస్ట్ భూముల మధ్య సరిహద్దులను నిర్ణయించాలన్నారు. సొంత స్థలం ఉన్నవారికి 3లక్షలు ఆర్థిక సహకారం హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు .ఈ యొక్క నిరసన కార్యక్రమానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ మద్దతు తెలియ చేసినది.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్షులు బానోత్ హుక్లా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, నాయకులు డి పున్నంచంద్, జక్కం కొండలరావు, నిరుపేదల గృహకల్ప సాధన కమిటీ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొండపనేని కృష్ణయ్య, గోదావరి ముంపు వరద బాధితుల పోరాట కమిటీ నాయకులు ముత్యాల సత్యనారాయణ, భూలక్ష్మి, ఎట్టి లక్ష్మణ్, సుజాత, భద్రమ్మ, అనంతలక్ష్మి,ధనసూరి అనసూయమ్మ, తాళ్లూరి తయారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 21న దర్నా



శంకరపట్నం డిసెంబర్ 18 ప్రజాపాలన రిపోర్టర్: శంకర పట్టణం మండలకేంద్రంలో ఆదివారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బోయిని అశోక్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తుంది. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైపల్యం చెందుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 21న జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల తాహసిల్దార్ కార్యాలయాల ముందు జరుగు దర్నాను జయప్రదం చేయాలని సిపిఐ పిలుపునిస్తుంది.తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వము రెండోసారి అధికారంలోకి వచ్చిన సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహించడంతో పాటు అర్హులైన పేద వారందరికీ సంక్షేమ పథకాలు అందడం లేదు, దళిత బంధు స్కీం ప్రవేశపెట్టి ఏడాది గడుస్తున్నా అర్హులైన వారందరికీ ఇప్పటికీ అందలేదు. నియోజకవర్గానికి కొన్ని నామమాత్రంగా పంపిణీ చేసి చేతులు దులుపుకున్నది అన్నారు.అధికార పార్టీకి చెందిన వారికి మాత్రమే దళిత బంధు ఇస్తున్నట్లు అనేక విమర్శలు ఉన్నాయి నియోజకవర్గాల వారిగా కోటాలు కాకుండా ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు స్కీ%శీ% అందరికీ ఇవ్వాలి. నిర్మాణాలు పూర్తి అయినా డబుల్ బెడ్ రూ%శీ% ఇండ్లను పేదలకు పంపిణీ చేయలేదు ప్రభుత్వం ఏర్పడిన నుండి ఇప్పటి వరకు ఏ ఒక్కరికి రేషన్ కార్డు కూడా ఇవ్వలేకపోవడం పట్ల అనేకమంది రేషన్ కార్డులు కూడా లేనటువంటి పరిస్థితి నెలకొంది రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని చేయలేదున్నారు.అర్హులైన వారందరికీ వృద్ధాప్య,వితంతు,వికలాంగుల పెన్షన్ ఇవ్వలేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించాలని ఎన్నికల హామీల అమలు కోసం ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఈనెల 21న మండల తాహ సిల్దార్ కార్యాలయం ముందు ధర్నాలను జయప్రదం చేయడం కోసం అన్ని వర్గాల ప్రజలు ఈ ధర్నాలో పాల్గొనాలని అశోక్ విజ్ఞప్తి చేసారు .ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం సిపిఐ నాయకులు తాడవేణి రవి జూల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులకు ఆదాయం పన్ను నుండి మినహాయించాలి



మధిర, డిసెంబర్ 18, ప్రజాపాలన ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగులకు ఆదాయం పని నుండి మినహాయింపు నివ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే కృష్ణయ్య, సుబ్బయ్యలు డిమాండ్ చేశారు. స్థానిక టీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మధిర యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన హెల్త్ కార్డులపై అన్ని ఆరోగ్య సేవలను వర్తింప చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు ఇవ్వాల్సిన డిఏ బకాయిల వెంటనే విడుదల చేయాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మధుర యూనిట్ అధ్యక్షులు పారుపల్లి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. తొలుత రిటైర్డ్ ఉద్యోగుల సంఘానికి మూలకారుకుడైన డిఎస్ నకార కు. ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మధుర యూనిట్ కార్యదర్శి సిహెచ్ మందయ్య, కోశాధికారి కామేశ్వరరావు గార్లతో పాటు ఆ సంఘం నాయకులు, తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్



ప్రజాపాలన ప్రతినిధి: మధిర పట్టణంలో రెడ్డి గార్డెన్ కళ్యాణ మండపంలో బెజవాడ రవిబాబు అనసూయ గార్ల కుమారుడు సాయి హర్షవర్ధన్ అనుష్క ల వివాహ వేడుక హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ . బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు. మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అద్దంకి రవికుమార్. మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలివేరు బుచ్చి రామయ్య. మాజీ సర్పంచ్ లు కర్నాటి రామారావు. తిరువేదుల వెంకటేశ్వర్లు లిమొవ్వా వెంకయ్య బాబు పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు బిట్ర ఉద్దండయ్య సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య. బయ్యారం సర్పంచ్ గొర్రె ముచ్చు ప్రకాశ మ్మ ఎంపీటీసీ చిలకభత్తిని జయరాజు పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు గద్దల లాలయ్య. ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు కోట డేవిడ్. తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు

## అర్ధరాత్రి అదుపుతప్పిన బైక్ ముగ్గురికి గాయాలు



శంకరపట్నం డిసెంబర్ 18 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామానికీ చెందిన అంబాలశివ(19), తాళ్లపల్లి సాయి చరణ్ (20), కత్తెరమల్ల అంజి(18), శనివారం రాత్రి కొత్తగట్టు నుండి సింగపూర్ వెళుతుండగా పెద్దగుట్ట వద్ద బైకు అదుపుతప్పి అంబాలశివకు తలకు బలమైన గాయం తగిలింది. మిగిలిన ఇద్దరూ మామూలు గాయాలతో రోడ్డుమీద పడడంతో స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి మరియు పైలట్ గోపికృష్ణలు వెంటనే స్పందించి క్షతగాత్రులను హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ



శంకరపట్నం డిసెంబర్ 18 ప్రజాపాలన విలేఖరి:శంకరపట్నం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో కన్య స్వామి గూళ్ళ రాజు, లక్ష్మి దంపతులు అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ గురు స్వామి చింతం సత్యనారాయణ ఆధ్వర్యంలో బ్రహ్మశ్రీ పోలోజు సుమన్ శాస్త్రి వేదమంత్రాల పటించగా అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి దివ్య పడిపూజ నిర్వహించారు. కన్య స్వామి దివ్య పడిపూజ ఆద్యంతం కన్నుల పండుగగా జరిగింది. ఈ దివ్య పడిపూజకు శంకరపట్నం, మానకొండూర్ మండలాలలోని వివిధ గ్రామాల నుండి అయ్యప్ప స్వాములు హాజరయ్యారు. ఈ పూజా కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు భక్తిశ్రద్ధలతో ఘనంగా అయ్యప్ప స్వామి పడి పూజ చేసి, పైట తుళ్ళి ఆడి తన్మయత్వంతో మునిగి, భక్తులను మైమరిపించారు. ఇరుగు పొరుగునుండి వచ్చిన భక్తులు భక్తి జన రంజకంగా సాగుతున్న అయ్యప్ప భజన గీతాలను వింటూ... పరవశించి తన్మయత్వం చెందిన ఒక మహిళ అయ్యప్ప అయ్యప్ప అయ్యప్ప అంటూ పూనకం వచ్చి ఊగిపోగా పూజారి సుమన్ శాస్త్రి అయ్యప్ప స్వామిని జపించి, మంత్రించిన కమండలంలోని నీటిని భక్తురాలి పై చల్లి శాంతింప చేశారు. అనంతరం కన్య స్వామి అయ్యప్ప స్వామి వారికి నైవేద్యం సమర్పించి దివ్యపడిని వెలిగించి, స్వామివారి పవళింపు సేవ చేసి పడిపూజ ముగించారు. తదనంతరం పలువురు ప్రముఖులు, ఇరుగుపొరుగువారు వీధిలోని దేవాలయానికి పోటెత్తినట్లుగా దివ్య పడిపూజ జరిగిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని తరించారు. కన్య స్వామి గూళ్ళ రాజు దంపతులు అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి తీర్థప్రసాదాలు అందించారు. ఆపై దక్షిణ తాంబూలాదులను అందించి పాదాభివందనం చేశారు. ఈ పూజ కార్యక్రమంలో వివిధ గ్రామాల గురు స్వాములు, ఇతర స్వాములు కేశవపట్నం నకు చెందిన గురుస్వాములు కన్నం భద్రయ్య, గాజుల శ్రీనివాస్, ఖమ్మం జయ రాములు, గొట్టేముక్కల సుధాకర్, కాటం వెంకటరమణారెడ్డి, పావురాల రమేష్, పాల వెంకటరెడ్డి, ప్రవీణ్ కుమార్, గుర్రం రాజు స్వాములు, భక్తులు పాల్గొన్నారు.




ప్రజాపాలన
సంపాదకీయం
సోమవారం 19, డిసెంబరు 2022

# సహకార సంఘాలను కబ్జా చేసేందుకే బిల్లు

రాష్ట్రాల సహకార వ్యవస్థల్లోకి బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను చొప్పించేందుకు ఈ సవరణలన్నీ స్పష్టంగా చెపుతున్నాయి. స్థానిక సహకార సంస్థలపై ఒత్తిడి తెచ్చి వాటిని ఇరుకున పెట్టేందుకు, అలాగే శిక్షా చర్యలు, విలీనాలు, బోర్డును స్వాధీనం చేసుకోవడాలు, ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం వంటి చర్యల ద్వారా రాష్ట్రాల మొత్తం సహకార వ్యవస్థపై నియంత్రణను తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఇవి అనుమతిస్తాయి. కేంద్రీకృత పరిపాలన, అధికారాలను చెలాయించడమే లక్ష్యంగా నరేంద్ర మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలోని ఫెడరల్ వ్యవస్థను బలహీనపరచడం హాల్‌మార్క్ విధానంగా మార్చుకుంటున్నది. రాష్ట్రాల రాజ్యాంగబద్ధమైన అధికారాలను ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన ముఖ్యమైన మార్గాల్లో ఒకటి.. సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడం, దానికి అమిత్ షాను మంత్రిగా చేయడం. మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసిన వెంటనే, భారత సుప్రీం కోర్టు ఒక తీర్పు ఇస్తూ, బిజెపి ప్రభుత్వ సాహసయాత్రను కొంతమేరకు పరిమితం చేసింది. 2011లో 97వ రాజ్యాంగ సవరణ పార్ట్ 9బిని రాజ్యాంగంలో పొందుపరిచింది. సహకార సంఘాలకు సంబంధించిన రాష్ట్ర స్థాయి చట్టాల కోసం అనేక షరతులను నిర్దేశించింది. 2022 అక్టోబరులో... 97వ సవరణ స్థానిక సహకార సంఘాలకు వర్తించదు కానీ, కేవలం బహుళ రాష్ట్ర సహకార సంఘాలకు మాత్రమే వర్తిస్తుందని కోర్టు రూలింగ్ ఇచ్చింది. రాష్ట్ర సహకార చట్టాల కింద నమోదైన స్థానిక సహకార సంఘాల్లోకి చొరబడేందుకు 2011 సవరణను ఉపయోగించుకోవాలని భావిస్తున్న ప్రభుత్వానికి ఈ తీర్పు పెద్ద ఎదురు దెబ్బ. ఇక అప్పుడు రాష్ట్రాల్లో జోక్యం చేసుకోవడానికి బహుళ రాష్ట్రాల సహకార సంఘ మార్గాన్ని ఉపయోగించుకోవాలని మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. అదే 2011 రాజ్యాంగ సవరణను ఉపయోగించి, బహుళ రాష్ట్రాల సహకార సంఘాల చట్టం-2002ను సవరించేందుకు బహుళ రాష్ట్రాల సహకార సంఘాల (సవరణ) బిల్లు-2022ని ప్రవేశపెట్టింది. ప్రతిపాదిత 2022 బిల్లు చాలా ప్రమాదకరమైనది. రాష్ట్రాల చట్టాల పరిధి కింద పనిచేస్తున్న సహకార సంఘాలపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను రుద్దేందుకు చేస్తున్న దారుణమైన ప్రయత్నంగా వుంది. సవరించిన 6వ క్లాజు ప్రకారం.. సొసైటీ జనరల్ సమావేశానికి హాజరై, ఓటింగ్‌లో పాల్గొన్న సభ్యుల్లో మూడింట రెండు వంతుల మందికి తగ్గకుండా మెజారిటీతో ఆమోదించిన తీర్మానం కల్పించే అధికారాల మేరకు ఏ సహకార సంఘమైనా ప్రస్తుతమున్న బహుళ రాష్ట్రాల సహకార సంఘంలో విలీనమయేందుకు నిర్ణయం తీసుకోవచ్చు. సవరించిన 13వ క్లాజు ప్రకారం, కేంద్ర ఆమోదం లేకుండా బహుళ రాష్ట్రాల సహకార సంఘాల్లో వాటాలను తీసుకోరాదు. 17వ క్లాజు ప్రకారం.. కేంద్ర ఎన్నికల అథారిటీని కేంద్ర ప్రభుత్వమే నియమించాలి. 45వ క్లాజు ప్రకారం.. కేంద్ర ప్రభుత్వం డైరెక్టర్ల బోర్డును కాదని అడ్మినిస్ట్రేటర్‌ను నియమించవచ్చు. రాష్ట్రాల సహకార వ్యవస్థల్లోకి బహుళ రాష్ట్రాల సహకార సంఘాలను చొప్పించేందుకు ఈ సవరణలన్నీ స్పష్టంగా చెపుతున్నాయి. స్థానిక సహకార సంస్థలపై ఒత్తిడి తెచ్చి వాటిని ఇరుకున పెట్టేందుకు, అలాగే శిక్షా చర్యలు, విలీనాలు, బోర్డును స్వాధీనం చేసుకోవడాలు, ఎన్నికల్లో జోక్యం చేసుకోవడం వంటి చర్యల ద్వారా రాష్ట్రాల మొత్తం సహకార వ్యవస్థపై నియంత్రణను తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఇవి అనుమతిస్తాయి.పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు సహకార సంఘాల్లో వ్యాపారాన్ని మెరుగుపరిచేందుకే 2002 చట్టాన్ని సవరిస్తున్నామంటూ లాజిక్ చెప్పారు. అయితే ..ఈ లాజిక్ అనేది పూర్తి అసహేతుకంగా వుంది. రాష్ట్ర నియంత్రణ నుండి కేంద్ర నియంత్రణకు సహకార సంఘం బదిలీ అయినట్లైతే దాని పారదర్శకత, జవాబుదారీతనం, పనితీరు మెరుగుపడతాయని చెప్పడానికి ఎలాంటి హామీ లేదు. వాస్తవానికి దేశవ్యాప్తంగా బహుళ రాష్ట్రాల సహకార సంఘాలు సంక్షోభంలో వున్నాయి. 2021 డిసెంబరులో, అమిత్ షా పార్లమెంట్‌లో మాట్లాడుతూ, ఆర్థిక నిర్వహణాలోపం లేదా అసమర్థత కారణంగా 9 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 44 బహుళ రాష్ట్రాల సహకార సంఘాలు దెబ్బతిన్నాయని చెప్పారు. అయితే...కేరళ సహా కొన్ని రాష్ట్ర స్థాయి సహకార సంఘాలు అత్యంత సమర్థవంతంగా, లాభదాయకంగా పనిచేస్తున్నాయి, ఇతర బహుళ రాష్ట్రాల సహకార సంఘాల కన్నా ఇవి మెరుగ్గా పనిచేస్తున్నాయనడానికీ ఆధారాలు కనిపిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒక బహుళ రాష్ట్రాల సహకార సంఘంగా ఏర్పడేందుకు ఎఎంయుఎల్ స్థానిక ఐదు సహకార సంఘాలతో చేతులు కలుపుతోంది లేదా విలీనమవుతోంది. ఈ సొసైటీ 'సహజసిద్ధమైన వ్యవసాయం', పాల ఎగుమతుల ఉత్పత్తులను ధృవీకరించడంలో నిమగ్నమై వుంటుంది. ఇటువంటి రాజకీయ ప్రేరేపిత చర్యల వల్ల రాష్ట్ర స్థాయి డెయిరీ సహకార సంఘాలు, అలాగే ఎఎంయుఎల్ వంటి వృత్తిపరంగా నడిచే సహకార సంఘాలు బలహీనపడతాయి. తన ఉద్దేశ్యాలను మరింత స్పష్టంగా వెల్లడి చేసేలా.. మోడీ ప్రభుత్వం గుజరాత్, మహారాష్ట్రల్లోని బహుళ రాష్ట్రాల సహకార సంఘాల్లోకి మరింత నగదును చొప్పిస్తోంది. కేరళ వంటి సుదూర రాష్ట్రాల్లో కూడా కొత్త స్థావరాలను ఏర్పాటు చేసేందుకు వాటిని పంపిస్తోంది. కేరళలో స్థానిక సహకార సంఘాల కార్యకలాపాలను బలహీనపరిచి వాటి వ్యాపారాన్ని కూడా స్వాధీనం చేసుకోవాలనుకోవడం ఆ రాష్ట్రంలో బిజెపి రాజకీయ పెట్టుబడుల కోసం విస్తరించడం వారి ఉద్దేశ్యంగా వుంది. భారతదేశంలో సహకారం స్ఫూర్తి, ప్రాంతీయ వైవిధ్యంపై ఆధారపడి వుంది. బ్యాంకింగ్ రంగంలో నయా ఉదారవాద విధానాలు ప్రజలను దెబ్బతీశాయి అలాగే రాష్ట్రాల్లోని సహకార సంఘాలను సంక్షోభంలోకి నెట్టివేశాయి. ప్రతిపాదిత 2022 బిల్లులో ప్రయత్నించినట్లుగా, కేంద్రీకరణతో వాటిని దెబ్బతీయడం, నాశనం చేయడమే లక్ష్యంగా వున్నట్లు కనిపిస్తోంది. రాజకీయంగా, చట్టపరంగా రాష్ట్రాలు చేతులు కలిపి ఈ రాజ్యాంగ విరుద్ధమైన చర్యను తిప్పికొట్టాలి.

# బౌద్ధ ధర్మం, బహుజన బాంధవులు!



నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. విశ్వవిఖ్యాత నట సౌర్వభౌముడుగా కొనియాడబడిన ఎన్టిఆర్ కృష్ణుడు, రాముడు పాత్రలలో కనిపించినప్పుడు, ఆ పౌరాణిక మహా పురుషులు ఎన్టి రామారావు లానే ఉండి ఉంటారని జనసామాన్యం విశ్వసించింది. అశేష ప్రజలు ఆయన చిత్ర పటాలను ఆధ్యాత్మిక అమృతంతో అభిషేకించి, పూజించిన సందర్భాలు కోకొల్లలు. ఒక రాజకీయ పార్టీని స్థాపించి, అతి కొద్ది సమయంలోనే అధికారాన్ని కైవసం చేసుకున్న అనితర సాధ్యుడు రామారావు. ఇది దేశ చరిత్రలోనే అపూర్వం. తెలుగువాడి ఆత్మగౌరవాన్ని కాపాడి, తెలుగు'వాడి' ప్రశస్తిని దశదిశలా చాటిన అవిస్మరణీయ నాయకుడు. బాబాసాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగ నిర్మాణ సభలో 25, నవంబర్ 1949న వెలువరించిన చరిత్రాత్మక ప్రసంగంలో ఐరిష్ దేశభక్తుడు డేనియల్ ఒ కాన్నెల్ను ఉటంకిస్తూ మూడు హెచ్చరికలు చేశారు. అవి: తన ఆత్మగౌరవానికి భంగకరంగా ఏ మనిషీ కృతజ్ఞుడుగా ఉండలేడుబీ తన శీలానికి భంగం కలిగేలా ఏ స్త్రీ కృతజ్ఞురాలుగా ఉండలేదుబీ తన స్వాతంత్ర్యానికి భంగం కలిగేలా, ఏ దేశమూ కృతజ్ఞతగా ఉండలేదు'. తెలుగు ప్రజల ఆత్మ గౌరవ బావుటాను ఎగురవేయడంలో ఎన్టి రామారావు చూపిన ధైర్య సాహసాలు ఆ మాటల స్ఫూర్తిని నిండుగా ప్రతిబింబిస్తున్నాయి. 1980వ దశకం తుది నాళ్లలో కేంద్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో రామారావు ప్రశస్త పాత్ర నిర్వహించారు. హైదరాబాదు నడిబొడ్డున ఉన్న హుస్సేన్ సాగర్ మధ్యలో ప్రపంచంలోనే ఎత్తైన గౌతమ బుద్ధుని ఏకశిలా విగ్రహాన్ని ప్రతిష్ఠించడంలో ఎన్టి రామారావు చూపిన శ్రద్ధాసక్తులు విశేషమైనవి. ఎన్నో అవాంతరాలను అధిగమించి ప్రతిష్ఠించిన ఆ విగ్రహం ఎన్టిఆర్ ఆలోచనా విధానాన్ని ఆవిష్కరించిందనడం సత్య దూరం కాదు. ఆయనను సన్నిహితంగా గమనించిన వారికి ఈ విషయం బాగా అర్థమయింది. సామాజిక న్యాయం అవసరమని, మత సంకుచితత్వం, మూఢవిశ్వాసాలకు తాను వ్యతిరేకమని ఆయన ఎన్నో సందర్భాలలో చెప్పారు. వెనుకబడిన కులాల రాజకీయ అభ్యుదయానికి రామారావు ఇతోధిక ప్రోత్సాహమందించారు. అనేకమంది బీసీ నాయకులను ప్రోత్సహించి ఎంఎల్ఏలు, ఎంపీలుగా గెలిపించారు. తన సినిమా జీవితంలో కూడా అణగారిన వర్గాల వారి అభ్యున్నతి గురించి ఆయన విశేషంగా పట్టించుకున్నారు. కుల వివక్ష పట్ల తన వ్యతిరేకతను ప్రతిబింబించే విధంగా సన్నివేశాలు ఎన్నిటినో తన సినిమాలలో సృష్టించారు. సమ ధర్మ భావనను ఎలుగెత్తుతూ బుద్ధుని విగ్రహం హుస్సేన్ సాగర్లో సుస్థిరంగా నిలబడి ఉంది. మన దేశంలో పుష్యమిత్ర శుంగ కాలం నుంచి ముస్లింల దండయాత్రల దాకా బౌద్ధమతం దాడులు, విధ్వంసాలకు గురయింది. ఇటీవలికాలంలో ఆఫ్ఘనిస్తాన్లో మతఛాందస వాదులు చరిత్రాత్మక బమియాన్ బుద్ధ ప్రతిమను నేలమట్టం చేసిన విషయం అందరికీ తెలిసిందే. అయితే విగ్రహ విధ్వంసం ఆలోచనలను అడ్డుకోగలుగుతుందా? బౌద్ధం వెలుగొందుతోంది, వ్యాపిస్తోంది. బుద్ధుని బోధనలో కనీసం ఒక్క అణువునైనా స్వీకరిస్తే సమతా సిద్ధాంతాన్ని ఆచరించగలుగుతామని రుజువయింది. డాక్టర్ అంబేడ్కర్ కుల వివక్ష కాటుకు గురైనా మహోన్నతుడుగా ఎదిగిన ఉదాత్తుడు. బాల్య యవ్వనాలలోనే కాదు, భారత రాజ్యాంగాన్ని రచించిన తరువాత కూడా ఆయన వివక్షలకు, విమర్శలకు గురయ్యారు. అయినా బౌద్ధ స్ఫూర్తి పరిఢవిల్లే విధంగా 'ఫ్రెటర్నిటీ' (సౌభ్రాతృత్వం) అనే పదాన్ని రాజ్యాంగ పీఠికలో ఆయన చేర్చారు. రాజ్యాంగ నిర్మాణ సభలో జవహర్ లాల్ నెహ్రూ 13, డిసెంబర్ 1946న లక్ష్యాలు, ఉద్దేశాల తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇదే రాజ్యాంగ పీఠికగా రూపొందింది. అందులో స్వేచ్ఛ (లిబర్టీ), సమానత్వం (ఈక్వాలిటీ) అనే మాటలు మాత్రమే ఉన్నాయి. అయితే అంబేడ్కర్ హృదయానికి దగ్గరైన 'సౌభ్రాతృత్వం' అనే మాట లేదు. ఎన్నో చర్చోపచర్చల తరువాత రాజ్యాంగసభ సభ్యులను మెప్పించి, ఒప్పించి ఫిబ్రవరి 21, 1948న డాక్టర్ అంబేడ్కర్ రాజ్యాంగ ముసాయిదా తీర్మానాన్ని అధ్యక్షులవారికి అందించేముందు 'సౌభ్రాతృత్వం' అనే మాటను చేర్చారు. రాజ్యాంగ పీఠికలో స్వేచ్ఛ, సమానత్వంతో పాటు సౌభ్రాతృత్వం అనే మాట కూడా ఉండితీరాలని అంబేడ్కర్ భావించారు. సౌభ్రాతృత్వం లేకపోతే స్వేచ్ఛ, సమానత్వం సరిగ్గా మనజాలవని, ఆ భావమే అన్నిటికీ మూలమని ఎన్నో సందర్భాలలో చర్చలు జరిగాయి. ఇంద్ర స్వాహ్ని వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో మండల్ కమీషన్ సిఫారసులను అమలుజేయడంలో వెనుకబడ్డ తరగతుల వారికి రిజర్వేషన్లు అవసరమనే తీర్పును 'సౌభ్రాతృత్వం' భావన ఆధారంగానే సుప్రీంకోర్టు ఇచ్చింది. అంతేకాకుండా దీని ఆధారంగానే సమసమాజ స్థాపన జరుగుతుందని కూడా పేర్కొన్నది. అదేవిధంగా ఎస్ఆర్ బొమ్మయ్ వెర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులో సెక్యులరిజాన్ని పటిష్ఠం చేయడానికి ఈ భావన తొలిమెట్టు అని వ్యాఖ్యానించారు. ఈ పదం ఫ్రెంచ్ విప్లవ నినాదాల్లో ఒకటని, దాన్నే అంబేడ్కర్ తీసుకున్నారనే విమర్శలు వస్తే ఆనాడు వారు ఉపయోగించిన సందర్భం వేరని, తాను బుద్ధుడు చెప్పిన 'మైత్రి' నుంచి 'సౌభ్రాతృత్వం' అనే భావనను తీసుకున్నానని అంబేడ్కర్ స్పష్టం చేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బౌద్ధ ధర్మం రాజ్యాంగ రూపంలో పునర్జీవితమయిందనడం సత్యదూరం కాదు. అందుకే అశోకచక్రాన్ని, ఇసుకరాయి మీద చెక్కబడ్డ సింహాల గుర్తులను మన జాతీయ చిహ్నాలుగా స్వీకరించడం జరిగింది. అశోకచక్రం 24 శలాకాలతో నిర్మితమై 24 గంటల కాలాన్ని, గమనాన్ని తెలుపుతుంది. రెపరెపలాడే మన మువ్వన్నెల జెండా మనకు గర్వకారణంగా, స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. అశోక ధర్మచక్రంలో ఉన్న 24 శలాకాలు 24 జీవిత మౌలిక విలువలను బోధిస్తాయి, వాటిని పాఠ్యాంశాలలో చేర్చి పిల్లలకు నేర్పించడం అత్యవసరమనిపిస్తుంది.

హిందువులు పండుగ రోజుల్లోనే కాకుండా వారంలో దాదాపు ప్రతిరోజును ఏదో ఒక దేవుని పేరు మీద భక్తి శ్రద్ధలతో గడుపుతారు. ఉపవాసాలూ ఉంటారు. అయితే బుద్ధునికి సంబంధించిన రోజుగా సాధారణంగా ఏ ఒక్క దినాన్ని పాటించరు. హుస్సేన్ సాగర్లో బుద్ధ ప్రతిమ ప్రతిష్ఠాపన ద్వారా ప్రతిరోజూ బుద్ధుని రోజే అనే భావనను ఎన్టి రామారావు కలిగించారు. నీటి మధ్యన ఉన్న బుద్ధ భగవానుని విగ్రహం రాత్రింబవళ్ళు దేదీవ్యమానంగా వెలుగుతుంది. రోజూ లక్షలమంది ఆ ప్రతిమను వీక్షిస్తున్నారు. బుద్ధ స్ఫూర్తితోనే అంబేడ్కర్ భారత రాజ్యాంగాన్ని రూపొందించారు. ఎన్టి రామారావుకి కూడా బుద్ధుడు స్ఫూర్తి ప్రదాత కాబట్టి ఆయన ప్రభుత్వం తీసుకున్న కొన్ని విధానపరమైన నిర్ణయాలలో బౌద్ధ 'మైత్రి' భావన ప్రతిబింబించింది. నిజానికి ఎన్టిఆర్ తలుచుకుంటే హుస్సేన్ సాగర్లో జిబ్రాల్టర్ రాక్ పైన ఏ విగ్రహాన్ని అయినా ప్రతిష్ఠించగలిగేవారు. బహుశా, ప్రజలు కూడా అంగీకరించేవారు. అయితే గౌతమ బుద్ధుని ఆలోచనా విధానం ఆయనను అత్యధికంగా ప్రభావితం చేసిందనడానికి ఆ ప్రతిమే నిండు నిదర్శనం.

# మహిళల హక్కులూ... మానవ హక్కులే

అనేకమంది సంఘ సంస్కర్తల ప్రభావం వల్ల జాతీయ ఉద్యమాల్లోనూ, రాజకీయ ఉద్యమాల్లోనూ పాల్గొని మహిళా శక్తిని నిరూపించారు. ఆనాటి స్వాతంత్రోద్యమంలో అసమానమైన తెగువ చూపించారు. స్త్రీలకు ఓటుహక్కు కావాలంటూ చేసిన పోరాటాలు చారిత్రికంగా చెప్పుకోదగినవి. స్త్రీల హక్కుల కోసం ఉద్యమాలు నిర్మించారు. వివాహం, విడాకులు, ఆస్తి హక్కుల కోసం, 22 గంటలు ఫ్యాక్టరీలో పనిచేసిన దుర్మార్గపు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పోరాడి పని గంటలు తగ్గించుకున్నారు. ఆయా దేశాల్లో అణచివేతకు లోనైన మహిళలకు సమాన హక్కులు కల్పించాలని చేసిన ఉద్యమాల ఫలితంగా మానవ హక్కులను ఆయా దేశాలు రాజ్యాంగబద్ధంగా రూపొందించాయి. భారత దేశపు మహిళల్లో ఇప్పుడు విద్య సామాజిక, రాజకీయ, ఆర్థిక ప్రసార మాధ్యమం, కళా, సాంస్కృతిక, సేవా విభాగాలలోనూ, విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక తదితర కార్యకలాపాలన్నింటా జోక్యం పెరిగింది. భారతీయ మహిళలందరికీ సమానత్వం, వివక్ష లేకుండడం, సమానావకాశాలు కల్పించడం, సమాన పనికి సమాన వేతనం, పిల్లలకు ప్రత్యేక నిబంధనలు అనుమతించటం, మహిళల గౌరవానికి కలిగించే ఆచారాలను లేకుండా చేయడం, పనిలో న్యాయపరమైన పరిస్థితుల్లో రక్షణ కల్పించటం, ప్రసూతి సమయంలో ఉపశమనానికి, మహిళా రిజర్వేషన్ 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం సదుపాయాలను అనుమతించటం వంటి హామీలను భారత రాజ్యాంగం కల్పించింది. 1970 తరువాత మహిళా ఉద్యమాలు విస్తృతంగా పుంజుకున్నాయి. ఆనాడు మధురలో జరిగిన అత్యాచార జాతీయస్థాయిలోనే మొట్టమొదటి అంశంగా ముందుకు వచ్చింది. బాలికపై అత్యాచారం చేసిన పోలీసులను నిర్దోషులుగా విడిచిపెట్టిన వారిని ముద్దాయిలుగా నిలబెట్టడానికి 1979-80 సంవత్సరాల్లో చేపట్టిన నిరసనలు జాతీయ స్థాయిలో బహుళ వ్యాప్తి చెందాయి. దీనితో ప్రభుత్వంపై ఒత్తిడి పెరగడంతో నేర విచారణ స్మృతి, భారత శిక్షా స్మృతిలో గల సాక్ష్యం చట్టానికి సవరణలు చేయడం, పోలీసుల ఆధీనంలో అత్యాచారమనేది కూడా ఒక శ్రేణిగా ప్రవేశపెట్టడం జరిగింది. ఆడశిశువుల హత్యలు, లింగ వివక్ష, స్త్రీ ఆరోగ్యం, ఆడ శిశువుల హత్యలు, లింగ వివక్ష స్త్రీ ఆరోగ్యం, మహిళా అక్షరాస్యత వంటి అంశాల్లో మహిళా ఉద్యమాలు కలిసికట్టుగా పనిచేస్తున్నాయి. స్త్రీలపై తరచుగా జరిగే హింసాత్మక ఘటనలతో ఆంధ్రప్రదేశ్ ,హిమాచల్ ప్రదేశ్, హర్యానా, ఒరిస్సా, మధ్యప్రదేశ్ ...ఇలా మరికొన్ని రాష్ట్రాల్లో మద్య వ్యతిరేక ఉద్యమాలు ప్రారంభమయ్యాయి. మహిళా హక్కులకోసం ఉద్యమాలు విస్తృతమైన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో 2009లో సాధికారత సంవత్సరంగా ప్రకటించి ..అప్పటినుండి ప్రతి ఏటా అమలు చేస్తున్నారు. వృద్ధులకు పెన్షన్, 2005లో గృహ హింస నిరోధక చట్టం వంటివి మహిళా ఉద్యమాలు సాధించాయి. సమస్య ఏమంటే... భారత రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన కల్పించే బాధ్యతను ప్రభుత్వాలు తీసుకోవడం లేదు. వాటి గురించి తెలియని మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. వారి హక్కులను కాలరాస్తున్న పరిస్థితి కనిపిస్తోంది.

ప్రధానంగా 12 హక్కులు చెప్పుకోదగినవి

1. వారసత్వంలో సమాన వాటా హక్కు( హిందూ వారసత్వ చట్టం 1995)
2. భ్రూణ హత్యల నిరోధక హక్కు ( లింగ నిర్ధారణ పరీక్షల చట్టం 1994
3. గృహ హింస నిరోధక హక్కు ( గృహ హింస నిరోధక చట్టం 2005)
4. ప్రసూతి ప్రయోజనాల హక్కు( ప్రసూతి ప్రయోజనాల హక్కు 1961)
5. న్యాయ సహాయ హక్కు ( లీగల్ సర్వీస్ అథారిటీ 1987 సెక్షన్ 12)
6. గోప్యత హక్కు ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 12)
7. ఆన్లైన్లో ఫిర్యాదుల హక్కు ( జీరో ఎఫ్ ఐ ఆర్ )
8. అరెస్టు కాకుండా ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 46)
9. పోలీసు స్టేషన్ కి వెళ్లకుండా ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 160)
10. సమాన వేతన హక్కు ( ఈక్వల్ రెమ్యునరేషన్ చట్టం 1976)
11. పని ప్రదేశాల్లో వేధింపుల అడ్డుకట్ట ( లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013)
12. పేరు చెప్పకుండా వుండే హక్కు ( సి ఆర్ పి ఎఫ్ సెక్షన్ 228 ఎ)

ఇన్ని హక్కులు రాజ్యాంగం కల్పించినా సమాజంలో స్త్రీల పరిస్థితులు అధ్వానంగానే ఉన్నాయి.

మహిళా సాధికారత ఎక్కడ : మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి పాలకులకు ఏ మాత్రమూ ఇష్టం లేదు. పురుషులకు సీట్ల సంఖ్య తగ్గిపోతుందని. ఏ పార్టీలు అధికారంలోకి వచ్చినా ఇదే వైఖరిని ప్రదర్శిస్తున్నాయి. 545 స్థానాలున్న లోక్‌సభలో 60 మంది మాత్రమే మహిళలున్నారు. 33 శాతం రిజర్వేషన్ అమలుకు తూట్లు పొడుస్తున్నారు. తగ్గుతున్న మహిళల సంఖ్య : యునైటెడ్ నేషన్ పాపులేషన్ ఫండ్, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్య సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన 2020 నివేదిక ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షల వల్ల కనుమరుగైన వారు మొత్తం సంఖ్యలో 2/3 వ వంతు కాగా, 2013 -17 మధ్య మనదేశంలో ప్రసవ సమయానికి 4 లక్షల 60 వేల మంది బాలికలు అంతరించారు. 2055 నాటికి ఇది గరిష్ట స్థాయిలో ఉంటుందని, ఈ అసమానత తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. జీవించే ప్రాథమిక హక్కును వారు కోల్పోతున్నారు. అమలుకాని కనీస చట్టం : అసంఘటిత రంగంలో దాదాపుగా 94 శాతం మహిళలు పనిచేస్తున్నారు. వీరికి కనీస వేతనం గానీ, సమాన పనికి సమాన వేతనం గానీ అమలు జరగడం లేదు. మహిళలే పోషిస్తున్న కుటుంబాలు 2.69 కోట్లు దేశంలో ఉన్నాయి. మన రాష్ట్రంలో అయితే 30 లక్షలకు పైగా ఉన్నాయి. కనీస వేతనాలు అమలు కాకపోవడం వల్ల పోషకాహారం సరిగ్గా అందక 48 శాతం శ్రామిక మహిళలు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రతి ఏటా లక్షల మంది మరణిస్తున్నారు. ఈ దుర్భర జీవనానికి కారణమైన విధానాలు హక్కులను హరిస్తున్నాయి.

విద్యా హక్కును కోల్పోతున్న బాలికలు : రాజ్యాంగంలో విద్యా హక్కును కల్పించారు. అయితే ఆ హక్కులు కూడా నూతన విద్యా విధానం పేరుతో తెచ్చిన సంస్కరణలతో ఈరోజు కోల్పోయే స్థితిలో ఉన్నారు. ఇది బాలల పాలిట శాపంగా మారింది. పాఠశాలల మూసివేత, దూర ప్రాంతాల నుండి బడికి వెళ్లవలసి రావడంతో డ్రాప్‌ఔట్స్ పెరుగుతారు.

## టిడిపి బహిరంగసభను విజయవంతం చేయండి :డాక్టర్ వాసిరెడ్డి రామనాథం



ప్రజాపాలన ప్రతినిధి: మధిర : ఆదివారం రోజున మధిర నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ వాసిరెడ్డి రామనాథం గారి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మద్దూరి సాయి తులసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తదనంతరం తెలంగాణలో ఈనెల 21వ తేదీన జరిగే తొలి బహిరంగ సభకు తెలుగుదేశం శ్రేణులు భారీగా కదిలి వచ్చి విజనరీ లీడర్ తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కు ఘనస్వాగతం పలకాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కృషి ఎంతో ఉందని, హైదరాబాద్ నగర అభివృద్ధి తో పాటు బడుగు బలహీన వర్గాలకు రాజకీయ రంగ ప్రవేశం కల్పించిన తెలుగుదేశం పార్టీకి రాబోయే రోజుల్లో రాష్ట్రంలో పూర్వవైభవం వస్తుందని వారు అన్నారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న బీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు



ప్రజాపాలన ప్రతినిధి: మొదటిగా గంపలగూడెం మండలం తునికిపాడు గ్రామంలో దారెళ్ళి నాని కుమార్తె అన్నప్రాసన వేడుకకు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు..... అనంతరం మధిర మండలం బయ్యారం గ్రామంలో ఇటీవలే మరణించిన కృష్ణవర సంగీత్ గారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు... అనంతరం మధిర లోని అకాల మరణం పొందిన సాధం వెంకటేశ్వరరావు గారి తల్లి గారి మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.... ఈ కార్యక్రమాల్లో బీఆరెఎస్ పార్టీ జిల్లా నాయకులు యన్నం కోటేశ్వరరావు గారు, యూత్ నాయకులు గుండ్ల రత్నబాబు, నంద్రు శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నది:ఎంపీ రవిచంద్ర



ప్రజాపాలన ప్రతినిధి:టీయుడబ్ల్యూజే ఖమ్మం ఉమ్మడి జిల్లా మహాసభలకు ఎంపీ రవిచంద్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి,సముద్ధరణకు ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నారని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.దేశంలో మరెక్కడా కూడా లేనివిధంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసిందన్నారు.టీయుడబ్ల్యూజే ఉమ్మడి ఖమ్మం జిల్లా మూడవ మహాసభలకు ఎంపీ రవిచంద్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధులతో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,20వేల మంది జర్నలిస్టులకు అక్రిడియేషన్స్ మంజూరు చేసిన ఏకైక రాష్ట్రం మన తెలంగాణయే అన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఇండ్ల స్థలాల సమస్యకు త్వరలో సానుకూల పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఖమ్మం ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 10లక్షల రూపాయలు అందజేస్తానని, మంత్రి అజయ్ తో కలిసి నగరంలోని జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు ఇప్పిస్తానని ఎంపీ వద్దిరాజు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు రేగా కాంతారావు, హరిప్రియ హరిసింగ్ నాయక్, ప్రెస్ అకాడెమీ ఛైర్మన్ అల్లం నారాయణ,టీయుడబ్ల్యూజే ప్రముఖులు మారుతీసాగర్, రమేష్ హజారీ,రమణ కుమార్,మేకల కళ్యాణ్, ఇస్మాయిల్, యోగానంద్, ఖమ్మం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, ఇస్మాయిల్, నాయకులు సాంబశివరావు, ప్రశాంత్ రెడ్డి,శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## మధిర కోర్టును పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ టి శ్రీనివాసరావు



జిల్లా ప్రధాన న్యాయమూర్తికి ఘన స్వాగతం పలికిన మధిర కోర్టు న్యాయమూర్తులు డి ధీరజ్ కుమార్ , టి కార్తీక్ రెడ్డి మరియు మధిర బార్ అసోసియేషన్ ప్రజాపాలన ప్రతినిధి:ఆదివారం సాయంత్రం ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాసరావు మధిరలోని పాత కోర్టును, కోర్టు ప్రాంగణం పరిశీలించారు. అనంతరం కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకలలో వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తాసిల్దార్ రాంబాబు, మధిర జడ్జ్, న్యాయవాదులు, క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం జయప్రదం చేయాలి

జన్నారం, డిసెంబర్ 18, ప్రజాపాలన: అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం జయప్రదం చేయాలని ఆదివారం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాప అధ్యక్షులు కన్నడ భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా దుబాయ్ నుండి చరవాణి ద్వారా మాట్లాడుతూ మానవ వలస అనేది ప్రాచీన కాలం నుండి కొనసాగుతున్న ప్రక్రియ వలసలకు, అభివృద్ధికి, మానవ వికాసానికి సంబంధం ఉన్నదని వలస వెళుతున్న పౌరులందరి కోసం ఐక్యరాజ్య సమితి డిసెంబర్ 18 ని అంతర్జాతీయ వలసదారుల దినోత్సవంగా ఇంటర్నేషనల్ మైగ్రంట్స్ డే గా ప్రకటించిందన్నారు. ఈమేరకు ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీ 31 ఏళ్ల క్రితం 18 డిసెంబర్ 1990 సంవత్సరంలో జరిగిన సమావేశంలో అందరు వలస కార్మికులు, వారి కుటుంబ సభ్యుల హక్కుల రక్షణ గురించి ఒక తీర్మానాన్ని ఆమోదించిందన్నారు. ఈ సందర్భంగా ఉన్న ఊరిలో ఉ



పాధి, ఉద్యోగ అవకాశాలు సన్నగిల్లడం వలసలకు ఒక కారణమని, అధిక వేతనాలు మరింత మెరుగైన జీవం కోసం వేరే ప్రాంతాలకు వెళ్లడం మరొక కారణమని, పల్లెల నుండి పట్టణాలకు గాని, ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి గాని వెళ్లడాన్ని అంతర్గత వలసలు అంటారన్నారు. ఒకదేశం నుండి మరొకదేశానికి వెళ్లడాన్ని అంతర్జాతీయ వలసలు అంటారని ఆయన తెలిపారు. కోవిడ్ పరిస్థితుల వలన గల్ఫ్ దేశాలలో 3,576 మంది భారతీయులు చనిపోయారు. వీరిలో 200 కు పైగా తెలంగాణ వారు ఉన్నారన్నారు. కోవిడ్ సందర్భంగా గల్ఫ్ దేశాల నుండి భారత్ కు 'వందే భారత్ మిషన్' లో 7,16,662 మంది వాపస్ వచ్చారు. వీరిలో ఒక లక్షమంది తెలంగాణ వారు ఉన్నారని ఒక అంచనా వేశామన్నారు. ఎండ్ ఆఫ్ సర్వీస్ బెనిఫిట్స్ రాబట్టుకోవడం కోసం జస్టిస్ ఫర్ వేజ్ తెఫ్ట్ అనే ఉద్యమం నడుస్తున్నదన్నారు. వాపస్ వచ్చిన వలస కార్మికుల పునరావాస బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలు చూసుకోవాలని కేంద్ర ప్రభుత్వం అనేక సార్లు స్పష్టం చేసిందన్నారు. వలస కార్మికులు చెల్లించే సర్వీస్ చార్జీలు రూ. 30 వేలు దీనిపై 18 శాతం జీఎస్టీ మాత్రం తగ్గించలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ఎన్నారై పాలసీ ప్రవాసీ విధానం ప్రవేశపెట్టాలని, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండు చాలాకాలంగా అమలుకు నోచుకోలేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఏడున్నర ఏళ్లలో 1500 కు పైగా తెలంగాణ ప్రవాసులు గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో మృతి చెందారన్నారు. గల్ఫ్ మృతుల కుటుంబాలు ఐదు రూపాయలు లక్షల ఎక్స్ గ్రేషియా కోసం ఎదిరి చూస్తున్నారన్నారు. రూపాయలు 500 కోట్ల వార్షిక బడ్జెట్ తో గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి, పునరావాసానికి కృషి చేయాలని కోరుతున్నామన్నారు. 38 ఏళ్లనాటి ఎమిగ్రేషన్ యాక్టు, 1983 స్థానంలో నూతన ఎమిగ్రేషన్ యాక్టు, 2021 ను తీసుకరావాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. గల్ఫ్ దేశాల జైళ్లలో మగ్గుతున్న 2,183 మంది భారతీయులు న్యాయ సహాయం కోసం ఎదిరి చూస్తున్నారన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారు ముంబయి లో ఏర్పాటు చేసిన విధంగా విదేశ్ భవన్ ను హైదరాబాద్ లో ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ సమీకృత సముదాయంలో పాసు పోర్టు ఆఫీసు, ప్రొటెక్టర్ ఆఫ్ ఎమిగ్రంట్స్ ఆఫీసు, ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ ఐసిసిఆర్ రీజినల్ ఆఫీసు, విదేశాంగ శాఖ బ్రాంచి సెక్రెటేరియట్ లు ఉంటాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం 'ప్రవాసీ తెలంగాణ దివస్' ను అధికారికంగా నిర్వహించాలి. విదేశాలలో, స్వదేశంలో ఉన్న తెలంగాణ ప్రవాసి సంఘాలు ఒకే తాటి పైకి వచ్చి హైదరాబాద్ కేంద్రంగా ఒక విశ్వవేదిక ఏర్పాటు చేసుకొని తమ హక్కుల కోసం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉన్నది. అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు కార్మికులకు ఇచ్చిన మాట నిలుపు నిలుపుకోవాలని మరియు ప్రవాసులు అందరికీ శుభం జరగాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెడ భూమయ్య, దుబాయ్ శాఖ అధ్యక్షులు మొహమ్మద్ అలీమ్, రాష్ట్ర కోశాధికారి అమరకొండ మల్లేష్, బార్ దుబాయ్ కోఆర్డినేటర్ రమేష్, సింగసాని రమేష్, సభ్యులు సింగసాని సతీష్, దండ వేణి వినోద్, ముత్యం రాజు, కందుల మురళి, కందుల మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ లో బహుజన రాజ్యాధికారం కోసం వర్క్ షాప్ ను నిర్వహించిన పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి...



(మొదటి పేజీ తరువాయి)

చార్ట్ వివరాలు...

అంబేద్కర్ టివి:

ఆప్షన్ 1 ఐదు సంవత్సరాల తరువాత మార్కెట్ వాల్యూ..ఆప్షన్ 2 ఐదు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

డిపాజిట్ ల కొరకు:

ఏడు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

ఫిక్స్ డ్ డిపాజిట్ ల కొరకు:

ఐదు సంవత్సరాల వరకు ప్రతీ యేటా 12 శాతం వడ్డీ ఏడు సంవత్సరాల తరువాత షేర్ విలువ రెట్టింపు...

డిబెంచర్:

2023 వ సంవత్సరానికి ప్రకటించాల్సి ఉంది...

పై నాలుగు స్కీం ల ద్వారా 15 లక్షల షేర్ / డిపాజిట్ ప్రతీ నెల సేకరించిన వారికి యాభై వేల రూపాయలు జీతంగా ఇవ్వనున్నట్లు అంబేద్కర్ టివి ఛానల్ ఛైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు తెలిపారు. ఈ కార్యక్రమం లో పార్స్ ఎ పి . స్టేట్ ఇంఛార్జి గూడూరు. సీతా మహాలక్ష్మి, నమ్మి అప్పారావు, గురజాల శ్రీనివాస్ రావు, పార్స్ స్టేట్ కోఆర్డినేటర్ కటీకల. రవికుమార్,పార్స్ నా యకులు బలరాం,ప్రసాద్, పిచ్చయ్య , రత్నశ్రీ , రాజు, రమేష్, శివ సుర్యనారాయణ, ప్రకాష్,వంశీ, కిరణ్, సరిత,స్టాలిన్, మరియమ్మ, సుధామాలతో పాటు పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు.

# సింగరేణికి టూరిజం సొగసులు

కరీంనగర్, డిసెంబర్ 18:పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలో ఓ మూతపడ్డ బొగ్గు గనిని టూరిజం స్పాట్ గా రూపుదిద్దుతున్నారు. మూతపడిన జీడీకే 7 ఎల్ఈపీ గనిని సింగరేణి అధికారులు పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు సింగరేణి టూరిజం ప్యాకేజీని టీఎస్ ఆర్టీసీ ప్రవేశ పెట్టడంతో ఈనెల 27 నుంచే పర్యాటకులు ఇక్కడకు రానున్నట్లు తెలుస్తోంది. సింగరేణి డైరెక్టర్ చంద్రశేఖర్ 3 ఏరియా జీఎంలు కె.నారాయణ, ఎం.మనోహర్, టి.వెంకటేశ్వర రావుతో కలిసి 7 ఎల్ఈపీ గనిని సందర్శించారు. సంస్థ సీఎండి శ్రీధర్ ఆదేశాల మేరకు టూరిస్ట్ లను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి బొగ్గు గనులు అంటే అందరికీ తెలిసినప్పటికీ భూగర్భంలోకి కార్మికులు ఎలా వెళ్తారు. ఉత్పత్తి ఎలా తీస్తారు, రక్షణ చర్యలు ఎలా ఉంటాయి.. వంటి అనేక సందేహాలను టూరిస్టులకు నివృత్తి చేసేలా సింగరేణి చర్యలు తీసుకుంటుంది.దేశంలోనే మొదటి సారిగా సింగరేణి సహకారంతో ఆర్టీసీ టూరిజం ప్యాకేజీ సిద్దం చేస్తోంది. ఇటీవల రామగుండంకు వచ్చిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆర్టీ-2 ఏరియాలోని వాకీల్ పల్లి గనిని కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. బొగ్గు గనులు ఇక్కడి ప్రాజెక్టులతో కలిపి ఆర్టీసీ టూరిజం ప్యాకేజీ చేస్తే బాగుంటుందని ప్రకటించిన ఆయన ప్యాకేజీకి సహకరించాలని సింగరేణికి లేఖ రాశారు. సింగరేణి బొగ్గు గని ఓసీపీ పవర్ ప్లాంట్ తో పాటు రాబోయే రోజుల్లో పార్వతీ బ్యారేజీ కాళేశ్వరంలోని ముక్తేశ్వరాలయం, కాలేశ్వరం ప్రాజెక్టు వంటి పర్యాటక స్థలాలను పొందుపరచనున్నట్లు చెప్పారు. ఈ మేరకు సీఎండి శ్రీధర్ కు లేఖ రాయడంతో టూరిజం ప్యాకేజీ పనుల్లో వేగం పెరిగింది. హైదరాబాద్ బస్సు భవన్ నుంచి ముగ్గురు, కొత్తగూడెం సింగరేణి కార్పోరేట్ కార్యాలయం నుంచి ముగ్గురు అధికారులు వచ్చి పర్యాటక గని ఓసీపీ 3 ప్లాస్టింగ్ చూపించే ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. దీన్ని బట్టి మార్పులు చేసే అవకాశం ఉంది. పర్యాటకులు ఎక్కువ సేపు గడిపేలా జీడికే 7 ఎల్ఈపి గనిని సుందరీకరించినన్నారు. దానిపై ఆహ్లాదభరితమైన పార్కు, పర్యాటకులు సేదతీరెందుకు షెల్టర్ ఏర్పాటు చేయనున్నారు. క్యాంటీన్ ప్రారంభినీచి ఫుడ్ ఐటమ్స్ సమకూర్చానున్నారు. గనిలోని పని స్థలాల్లో వెంటిలేషన్, లైటింగ్ తో పాటు గనిపై అత్యాధునిక వష్రూమ్స్ నిర్మించనున్నారు. హైదరాబాద్ నుంచి బయలుదేరే టూరిస్టులు మార్గ మధ్యంలో లోయర్ మానేరు డ్యామ్ సందర్శిస్తారు. అక్కడి నుంచి జీడీకే 7 ఎల్ఈపీ గనికి చేరుకుంటారు. సింగరేణి పనితీరు బొగ్గు ఉత్పత్తి కార్మికుల సంక్షేమం రక్షణ చర్లపై ప్రజెంటేషన్ తిలకిస్తారు. యైటీంక్లైన్ కాలనీలోని మెయిన్ రెస్క్యూ స్టేషన్ ను సందర్శిస్తారు. అక్కడ లంచ్ చేసిన తర్వాత ఓసీపీ 3 వ్యూ పాయింట్ నుంచి మధ్యాహ్నం 3:30 గంటలకు ఓసీపీ 3 లో జరిగే బ్లాస్టింగ్ చూపిస్తారు. అక్కడి నుంచి సింగరేణి థర్మల్ ప్లాంట్ కు తీసుకెళ్లి విద్యుత్ ఉత్పత్తి తీరును వివరిస్తారు. ఇలా పర్యాటకులకు కనువిందు చేసే విధంగా ఆర్టీసీ ప్యాకేజీ రూపొందిస్తోంది. జీడీకే 7 ఎల్ఈపీ గనిలో మ్యాన్ రైడింగ్ చైర్ లిఫ్ట్ ద్వారా టూరిస్ట్ లు 400 మీటర్ల లోతున వరకు వెళ్తారు. బొగ్గు పొరలు, రక్షణ వివరాలు వివరిస్తారు. ఓసీపీ 3 లో జరిగే బ్లాస్టింగ్ ను ప్రత్యక్షంగా చూసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. సింగరేణి థర్మల్ పవర్ ప్రాజెక్టుకు తీసుకెళ్లి విద్యుత్ ఉత్పత్తి ఎలా జరుగుతుందో వివరిస్తారు. భవిష్యత్ తరాలకు చరిత్రత్మక కోల్ మైన్ ప్రస్థానాన్ని ఈ రకంగా అందించనున్నారు.

## ఇంటికి నిప్పు పెట్టి ఆరుగురు దళితులను సజీవ దహనం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి జాతీయ మాల మహానాడు పిల్లి రవి వర్మ



బూర్గంపాడు (ప్రజా పాలన.): మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం వెంకటాపురం గ్రామంలో దురదృష్టకర సంఘటన జరిగింది. ఈ సందర్భంగా పిల్లి రావమ్మ మాట్లాడుతూ దుండగులను కఠినంగా శిక్షించాలని జాతీయ మాల మహానాడు పిల్లి రవి వర్మ డిమాండ్ చేశారు. అంతేకాకుండా కుటుంబ సభ్యులనుప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి. చేశారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రజలని చైతన్యం చేయాలని పిల్లి రవి వర్మ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జాతీయ మాల మహానాడు నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి రవివర్మ, వెంకటేష్, వెంకటరమణ, నంది పెదవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వార్డు సమస్యల పరిష్కార లక్ష్యమే ఉషోదయం: 15వ వార్డు కౌన్సిలర్ చిట్యాల అనంతరెడ్డి



వికారాబాద్ బ్యూరో 18 డిసెంబర్ ప్రజా పాలన : వార్డులోని సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకొనుటకు ఉషోదయం కార్యక్రమమని చిట్యాల అనంతరెడ్డి అన్నారు. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని 15వ వార్డులో ప్రతి ఆదివారం నిర్వహించే ఉషోదయం కార్యక్రమంలో భాగంగా ఉదయం 6 గంటల నుండి 10.30 గంటల వరకు గల్లీ గల్లి తిరిగి తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ 15వ వార్డు పరిధిలోని సాకేత్ నగర్, కమలా నగర్, సాయిబాబా నగర్ ప్రాంతాలలోని ఇంటింటికి వెళ్లి అపరిష్కృతం సమస్యల గురించి ఆరా తీశానని తెలిపారు. కమలానగర్, సాకేత్ నగర్ కాలనీలలోని ప్రజలు బిటి రోడ్లు సిసి రోడ్ల గురించి అడిగారని వివరించారు. కమలానగర్, సాకేత్ నగర్, సాయిబాబా కాలనీలలో మెటల్ రోడ్లు వేయించామని గుర్తు చేశారు. బీటీ రోడ్లు సిసి రోడ్ల గురించి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, డ్రైవర్లు చెత్త సేకరణ చేస్తున్నారా అని వార్డు ప్రజలను ప్రశ్నించారు. పరిశుభ్రతలో నిబద్ధతతో పనిచేసి కాలనీ వాసులకు సహకరించాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. విద్యుత్ వైర్లకు చెట్టు కొమ్మలు తాకుతున్నాయని ప్రజలు ఫిర్యాదు చేశారని అన్నారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ లైన్మెన్ శంకర్ కు సమాచారమిచ్చి చెట్టు కొమ్మలను కత్తిరించాలని స్పష్టం చేశారు. సాయిబాబా నగర్ కాలనీలో మాన్యువల్ కవర్స్ ఇంటి నుంచి తెప్పించి వేయించానని వివరించారు. వర్షాకాలంలో ఎక్కువగా జామవుతున్న వర్షపు నీటిని పంపేందుకు అదనంగా మరోవైపు వేయాలని మహిళలు కోరారు. సాకేత్ నగర్ శ్రీనివాస నగర్ పార్కులను శుభ్రం చేయించాలని కౌన్సిలర్ కు విజ్ఞప్తి చేశారు. స్పందించిన కౌన్సిలర్ వెంటనే మున్సిపల్ సిబ్బందికి పార్కులను శుభ్రం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉదయ్ కుమార్, నాగయ్య, టీచర్ పిచ్చయ్య, విట్టల్ రెడ్డి, జీవన్ కుమార్, పోలీస్ గోపాల్, బందయ్య, టీచర్ రాములు, రవి వర్మ , చంద్రమౌళి , కృష్ణ , నాగభూషణం,సతీష్ కుమార్ మున్సిపల్ శానిటేషన్ డ్రైవర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కుల సంఘ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి..: ఎమ్మెల్యే డా సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): రూరల్ మండల కల్లేద గ్రామంలో 6 లక్షల 60 వేల నిధులు తో నిర్మించిన గౌడ సంఘం భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్ ప్రారంబించినారు. అనంతరం ఎమ్మెల్యే, జెడ్పీ చైర్ పర్సన్ ను గౌడ సంఘం సభ్యులు సన్మానించినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌడ కుల సంఘ అభివృద్ధికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. హరిత హరం కార్యక్రమంలో భాగంగా ఈత, తాటి, గి టీవీరక తాటి మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. గీతా కార్మికులకు పెన్షన్ ఇవ్వడం, ప్రమాదం లో గాయపడ్డ లేదా మరణించిన వారికి ఇచ్చే ఎక్సే గ్రేషియ పెంచడం జరిగిందని అన్నారు. నీరా పాలసీ, చెట్టు పన్ను రద్దు ద్వారా, వైన్స్ లలో రిజర్వేషన్ ద్వారా గౌడన్నలకు లబ్ది చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల ముకుందం, పాక్స్ చైర్మన్ సందీప్ రావు, సర్పంచ్ మహేశ్వర రావు, ఎంపీటీసీ పరశురామ్, గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజన్న, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు అంజి, యూత్ మండల ఉప అధ్యక్షులు శ్రీనివాస్, గ్రామ శాక తిరుపతి రెడ్డి, మంచాలరాజు, శివ, సురేష్, మహేశ్వర రావు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న బూర్గంపాడు మండలం సిపిఎం బత్తుల వెంకటేశ్వర్లు



బూర్గంపాడు (ప్రజా పాలన.) :మండలంలో సుందరయ్య నగర్ తాళ్లగూమ్మురు క్రిస్మస్ పండగ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కమిటీ చర్చి దేవాలయాలకు వెళ్లి డిసెంబర్ 25న జరిగే పండక్కు ముందుగా క్రిస్టియన్ పండగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన ఖమ్మంలో ఈనెల 29న బహిరంగ సభ జరుగుతుంది . ఈ సభకు ప్రజలు కదిలి రావాలని ప్రభుత్వం ఏదైతే ప్రజలకు హామీలు ఇచ్చారు అవి అమలు చేయాలని ప్రతి ఒక్కరికి స్థలం ఉన్నవారికి 5లక్షలు ఇవ్వాలని స్థలం లేని వారికి స్థలం ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ గోదావరి ముంపు నుండి ప్రజల్ని కాపాడాలని కరకట్ట కట్టించాలని 1200 కోట్లు ఏదైతే అన్నారో అవి అమలు చేయాలని అన్నారు . కేంద్ర ప్రభుత్వం నిత్యవసర సరుకులు విపరీతంగా ప్రజల పైన భారాలు మేపుతూ వంటగ్యాస్ ధర 2014లో 410 ఉంటే ఈరోజుకి వంటగ్యాస్ ధర 1200 చేరింది అదే కాదు మంచి నూనె గాని పెట్రోల్ డీజిల్ అన్నిటి పైన జివిస్టి పెంచి ప్రజల పైన భారాలు మోపుతూ బానిసత్వం లోకి తీసుకొస్తున్న మోడీ ప్రభుత్వం అందుకోసం ఖమ్మంలో జరిగే బహిరంగ సభకి వందలాదిమంది కదిలి రావాలని సిపిఎం మండల కమిటీ పిలుపునిస్తోంది ఈ కార్యక్రమంలో పాపినేని సరోజన చందర్రావు కౌలూరి నాగమణి బత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో పంచాయతీ భవనాలకు నిధులు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత



బూర్గంపాడు (ప్రజాపాలన.)రాష్ట్రంలో పంచాయతీ భవనాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ 737 కోట్లు పంచాయతీ భవనాలకు కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 168 పంచాయతీ భవనాలకు నిధులు కేటాయించినట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్రంలో 737 కోట్ల రూపాయలు అత్యధికంగా పంచాయతీ భవనాల అభివృద్ధికి నిధులు కేటాయింపు పై సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారని రాబోయే కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందని వారు ఈ సందర్భంగా అన్నారు. పంచాయతీలతోపాటు ఉద్యోగాల కల్పన ప్రజలను ఆరోగ్యవంతులు చేయడం కోసం ఆరోగ్య శాఖలో ఆసుపత్రి డెవలప్మెంట్ కోసం నిధులు కేటాయించినట్లు కూడా వారు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే రేగా కాంతారావు సారథ్యంలో పినపాక నియోజకవర్గంలో అన్ని మండలాలు అభివృద్ధి జరుగుతుందని దానిలో భాగంగా మణుగూరులో ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ని ఏర్పాటు చేశారని, వంద పడకల ఆసుపత్రిని తీసుకువచ్చారని బూర్గంపాడు ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్లన్నీ ,నిధులు కేటాయించారని వారు అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణానికి చెందిన కౌన్సిలర్ మ్యాకల కాంతా రావు అధ్వర్యంలో యూత్ నాయకులు రాజేష్ మరియు 40 మంది యువకులు ప్రభుత్వ అబివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై బి అర్ ఎస్ పార్టీ లో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆహ్వానించినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్, నాయకులు సురేష్, రాజేందర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గా ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభోత్సవం చేసిన బూర్గంపాడు జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత





బూర్గంపాడు (ప్రజా పాలన.) :శ్రీ దుర్గ రెస్టారెంట్ వారి ఆహ్వానం మేరకు సారపాక పట్టణం లో నూతనం గా ఏర్పాటు చేసిన శ్రీ దుర్గా ఫ్యామిలీ రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బూర్గంపాడు మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత ..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యామిలీ రెస్టారెంట్ ఎక్కువ అభివృద్ధిలోకి రావాలని మంచి ఫుడ్ అందించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.. వారితో పాటు మండల వర్కింగ్ ప్రెసిడెంటే జలగం జగదీష్ సార పాక టౌన్ ప్రెసిడెంట్ కొనకంచి శీను, బెజ్జంకి కనకచారి , కృష్ణ, సురేష్, నాగ్ రవి, కౌలూరి వీరయ్య, సూధీపాక ఈశ్వర్ , భద్రు, ధార నరసింహారావు, తదితర పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సెమీ క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ నాయకురాలు బర్ల నాగమణి



బూర్గంపాడు ( ప్రజా పాలన.): భూర్గంపాడ్ మండలం భూర్గంపాడ్ పంచాయితీలో స్లీపర్ వర్కర్స్ కి క్రిస్మస్ సందర్భంగా చీరలు పంపిణీ చేసిన పినపాక నియోజకవర్గం బి బ్లాక్ కో ఆర్డినేటర్ బర్ల నాగమణి. ఈ సందర్భంగా బర్ల నాగమణి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం క్రిస్మస్ సందర్భంగా ఆడపడుచులకు చీరలు పంపిణీ చేస్తానని బి బ్లాక్ కో ఆర్డినేటర్ బర్ల నాగమణి తెలిపారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రిస్టియన్స్ సోదర సోదరీమణులందరికీ కూడా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన బర్ల నాగమణి.

## టిపియుఎస్ రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షునిగా కమ్మేట ప్రధానోపాధ్యాయులు గణపురం సురధీర్ ఏకగ్రీవంగా ఎన్నిక



చేవెళ్ల, డిసెంబర్ 18, (ప్రజాపాలన):నగరంలోని సాహితీ కళాశాల బి ఎన్ రెడ్డి నగర్ లో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయసంఘం సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు ఆధ్వర్యంలో చేవెళ్ల మండలం కమ్మెట పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణపురం సురధీర్ టిపియుఎస్ రంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన బాధ్యతలు తీసుకున్న సురధీర్ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన పెద్దలకు ముందుగా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వ సిపిఎస్ (కాంటి) బ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి ఆర్థిక భద్రతతో కూడిన “పాతపెన్షన్ విధానం అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల అనుగుణంగా, నియామక ప్రక్రియ పూర్తిగా 2004 సెప్టెంబర్ కంటే పూర్వం జరిగినందున తక్షణమే డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు ‘పాతపెన్షన్ విధానం అమలు చేయాలని కోరారు. రాబోవు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో జివిస్టి ఉపాధ్యాయులకు ఓటు హక్కు అవకాశం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ లో ఉన్నటువంటి మూడు డి.ఎ. లను వెంటనే విడుదల చేయాలి అని కోరారు. ప్రభుత్వపాఠశాలలలో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉండేటం వలన విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని ఎస్ జి టి లకు స్కూల్ అసిస్టెంట్లు గా, ‘స్కూల్ అసిస్టెంట్లకు జిహెచ్ఎం లుగా ప్రమోషన్ల కల్పించి విధ్యావ్యవస్థను పటిష్ట పరుచాలన్నారు. పాఠశాలలలో శుభ్రతకు ప్రత్యేక నియామకాలు చేపట్టి, పాఠశాల లను శుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వానిది అని గుర్తుచేశారు. ఉద్యోగ ఉపాధ్యాయులకు ఈ హెచ్ ఎస్ సదుపాయం వెంటనే అమలులోనికి తీసుకొచ్చి ఉద్యోగుల కుటుంబాలకు ఆరోగ్య భద్రత కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలంగాణ ప్రాత ఉపాధ్యాయ సంఘం తరపున పనిచేయడానికి అవకాశం కల్పించిన కార్యకర్తలకు సంఘ పెద్దలకు సురధీర్ ధన్యవాదాలు తెలిపారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ ‘ప్రజాపాలన’ జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | అమీర్‌పేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | మధిర రూరల్ | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 8688810293 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| దుంపాల రాజేష్ | మేడ్చల్ | 9000178307 |
| వై.నర్సింహులు | తాండూరు | 7207677049 |
| టి.సురేష్ చారి | ఆసిఫాబాద్ | 9000983108 |
| డి.భాస్కర్ | బెల్లంపల్లి | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | జన్నారం రూరల్ | 9493314399 |
| గొట్టె సురేందర్ | మంచిర్యాల టౌన్ | 9248528680 |
| గొడ్లబాబూరావు | తల్లాడ | 9848236015 |
| ఎల్.వెంకట్ | మందమర్రి | 8106891666 |
| మహమ్మద్ హాఫీజుద్దీన్ | కేతనపల్లి | 9701844456 |
| సాయిబాబు | భద్రాద్రి కొత్తగూడెం | 9603149645 |
| ఎన్.బండయ్య | చేవెళ్ల | 9959032940 |
| నరేందర్ | చేవెళ్ల | 9490148304 |
| ఎం.పరమేష్ | శంకరపల్లి | 7989723793 |
| ఊదిరి మహేష్ | చౌటుప్పల్ | 9550941419 |
| జి.అర్జున్ | శంకరపట్నం | 7386777544 |
| ఎం.యాదయ్య | చేవేళ్ల నియోజకవర్గం | 8328236516 |
| ఎం.మురళీ | షాబాద్ | 9989770468 |

## రెండో పంటకు నీరు అందించి రైతులను ఆదుకోవాలి: తాళ్ళపెల్లి రాజేశ్వర్



జన్నారం, డిసెంబర్ 18, ప్రజాపాలన: నిర్మల్ జిల్లా నారాయణరెడ్డి ప్రాజెక్టు కింది రైతులైన జన్నారం దండేపల్లి హాజీపూర్ మండలాల రైతులకు రెండో పంటకు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ఆదివారం తెలుగుదేశం పార్టీ అదిలాబాద్ పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కడెం ఆయకట్టు కింద రైతులకు నీరు అందించాలన్నారు. మొదటి పంటలో అధిక వర్షాలు పడి పంటలు పూర్తిస్థాయిలో పండలేదని ఆయన తెలియజేశారు. కడెం ఆయకట్టు నుంచి రెండో పంటకు నీరు అందిస్తూ రైతులు ఆదుకోవాలని ఆయన కోరారు.

## కప్పపహాడ్ గ్రామంలో ఘనంగా అయ్యప్ప మహా పడి పూజ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 18 ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక ఇబ్రహీంపట్నం మండల్ కప్పపహాడ్ గ్రామంలో అయ్యప్ప స్వామి భక్తుడు దొంతరమౌని వంశీ ముదిరాజ్ఇంటి వద్ద నిర్వహించచన అయ్యాప స్వామి పూజా కార్యక్రమం గురుస్వామి ఉడుతలా వినోద్ గౌడ్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇటీ పూజా కార్యక్రమాలో బిఆర్ఎస్వి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అధ్యక్షుడు నిట్టు జగదీశ్వర్ హాజరు కావడం జరిగింది. గ్రామ ప్రజలతోపాటు ఎత్తున భక్తులు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అయ్యప్ప స్వామి సన్నిధానం భక్తులు పల్లపు గణేష్, అరుగే శ్రీశైలం, టేకుల శ్రీనివాస్ రెడ్డి,నిట్టు కుమార్, బూడిద అనంతరెడ్డి, ఉడుతల దేవేందర్ గౌడ్,సాయి చారీ, యాదగిరి,వినోద్, యూత్ సభ్యులు దొంతరమని శివ,బుట్టి శివ ముదిరాజ్, యాలాల శివారెడ్డి,నిట్టు మధు, కాగు రాకేశ్ మరియు పెద్ద ఎత్తున భక్తులు,గ్రామ వార్డ్ సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కానుకలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి కార్పొరేటర్



మేడిపల్లి, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి):క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొనితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకలు పంపిణీ కార్యక్రమంలో భాగంగా చిల్కానగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో క్రైస్తవ సోదరులకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ క్రిస్మస్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవి కుమార్, గరిక సుధాకర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, విబీ నరసింహ, ప్రధాన కార్యదర్శి కొక్కొండ జగన్, నందికంటి శివ,సురం శంకర్, ఎండి. మహమూద్, బింగి శ్రీనివాస్,చిల్కానగర్ డివిజన్ పాస్టర్లు పీటర్ పాల్, నాగయ్య, దేవదానం,జేమ్స్ రాజ్, బొడ్డు జాన్, క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీ నియామకం




శంకరపట్నం డిసెంబర్ 18 ప్రజా పాలన రిపోర్టర్: శంకర పట్నం మండలం అంబాల్ పూర్ లో ఈరోజు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నట్లు ఆసంఘం మండల ప్రధాన కార్యదర్శి దేవునూరి కుమార స్వామి తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అంబాల్ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సముద్రాల సదానందం, ఉపాధ్యక్షుడిగా ఎర్ర నర్సయ్య,సముద్రాల సతీష్, ప్రధాన కార్యదర్శిగా మేడిచెల్మెల కొమురయ్య,గౌరవాధ్యక్షులు దామెర అశోక్ ,కోశాధికారి కల్వల శ్రీకాంత్, కార్యవర్గం తిప్పబత్తిని సంపత్,జక్కి రమేష్ ,ఎండి ముష్కిల్ ,సముద్రాల తిరుపతి ,గొల్లైన బక్కయ్య ,సముద్రాల దేవేందర్, బోరగాల కృష్ణ ,గొల్లన శ్రీనివాస్ లను నియమిస్తున్నట్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మండల శాఖ అధ్యక్షుడు అర్జున్ ప్రకటించారు.

## సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి: షాబాద్ సీఐ గురువయ్యగౌడ్



సైబర్ నేరాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మీరు సైబర్ నేరగాళ్ల మాయ మాటలను నమ్మి మీ కష్టార్జితాన్ని పోగొట్టుకుంటున్నారు. దీనికి కారణం కేవలం మీకు సైబర్ నేరాలపట్ల సరైన అవగాహన లేకపోవడమే అని షాబాద్ సీఐ గోప గాని గురువయ్య గౌడ్ అన్నారు, షాబాద్ లో ప్రజలకి సైబర్ నేరాల పైన అవగాహన మీటింగ్ నిర్వహించారు ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోకుండా మీ విలువైన డబ్బుని కాపాడుకోండి అని అన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరు అడిగినా ఎట్టిపరిస్థితుల్లోనూ %ూూ% చెప్పకూడదు. మీ మొబైల్ కి వచ్చే మెసేజిలలో వచ్చే అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దు మరియు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదు. మీకు బహుమతి లేదా లాటరీ వచ్చింది ముందుగా కొంత డబ్బులు చెల్లించండి అంటే అత్యాశకు పోయి ఎవరి ఖాతాలో డబ్బులు వేయరాదు. కస్టమర్ కేర్ నెంబర్లను సంబంధిత వెబ్సైట్ నందు వెతకండి. బ్యాంకు అకౌంట్ %ఖ్జ% అప్ డేట్ చేయాలంటూ ఫోన్ చేసి %ూఅఎ ణవంఎ, ౼బఱఅఎసొబజూజూశీ% వంటి రిమోట్ ఆప్ లను డౌన్లోడ్ చేసుకోమని అంటే చేయకండి అలా చేయడం ద్వారా సైబర్ నేరగాళ్లు మీ ఖాతా లో ఉన్న మొత్తం డబ్బును కాజేస్తారు. ఉద్యోగం కోసం ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారా. మీరు జాబ్ కి సెలెక్ట్ అయ్యారని చెప్పి, ముందుగా ఫార్మాలిటీస్ కోసం కొన్ని డబ్బులు కట్టాలని అడిగితే అది మోసమని గ్రహించండి. గుర్తుంచుకోండి మీకు ఉద్యోగం ఇచ్చేవారు మిమ్మల్ని డబ్బులు అడగరు. ఆన్లైన్లో మీ డబ్బులు పెట్టుబడిగా పెడితే తక్కువ సమయంలోనే రెండింతలు, మూడింతలు అవుతాయని చెపితే అది మోసమని గ్రహించండి. అపరిచిత వ్యక్తులు పంపిన %ఖ=% కోడ్ స్కాన్ చేయకండి. %ఖ=% కోడ్ స్కాన్ చేయడమంటే డబ్బులు మీ ఖాతాలో నుండి పంపడం, అంతేగాని డబ్బులు మీ ఖాతాలోకి రావడం కాదు. వివాహ సంబంధ వెబ్సైట్లలో పరిచయం అయిన అపరిచిత వ్యక్తులను నమ్మకండి. వాళ్ళు మీకు విలువైన బహుమతులు పంపిస్తున్నాము అంటే మోసమని గ్రహించండి. సోషల్ మీడియా ప్లాట్ఫారమ్లో అనగా ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి మొదలైన వాటిలో అపరిచితుల నుండి వచ్చే స్నేహితుల అభ్యర్థనలను అంగీకరించవద్దు మరియు మెసెంజర్లలో (వాట్సాప్, టెలిగ్రామ్ మొదలైనవి) అపరిచితులతో చాట్ చేయవద్దు. మోసగాళ్లు మీ ఫోటోలను మరియు వీడియోలను రికార్డ్ చేస్తారు మరియు వాటిని నగ్నంగా మార్ఫింగ్ చేసి మీ స్నేహితులకి, బంధువులకి పంపిస్తామని చెప్పి డబ్బులకోసం మిమ్మల్ని బెదిరిస్తారు.

## అధికారపార్టీ కానీ వారి ఇండ్లు ఇండ్ల స్థలాలు స్వాధీనం..

**క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుపై సీపీఎం, సీపీఐ నిరసనలు..**



తల్లాడ, డిసెంబర్ 18 (ప్రజా పాలన న్యూస్): ఖమ్మం జిల్లా తల్లాడ మండలం కేశ్వాపురం గ్రామంలో సుమారు 20 సంవత్సరాల క్రితం నుండీ జీవనం సాగిస్తున్న నాలుగు నిరుపేద కుటుంబాలకు దురదృష్టవశాత్తూ రోడ్లు విద్యుత్ లేని చీకటి గృహాలు మంజూరు అవడం విశేషం ఇన్ని ఇక్కట్లకు కారణం ఈ గొప్ప పథక%శీ%లో మాకు ఇల్లు మంజూరు కావడమే అంటూ రోధిస్తున్న బాధితులు.ప్రస్తుత తెలంగాణలో అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా లేకున్నా.. పేదలపక్షం నిలిసిన నాయకుడు మరో వర్గానికి అనుకూలం అయినా.. అధికారపార్టీ నాయకులు పలు శాఖల అధికారులపై వత్తిడి తెచ్చి..దాడులు..తప్పుడు కేసులు పెట్టించి.. బెదిరింపులు..వేధింపులు..చేయి%శీ%డం..ఈ నాయకులకు ప్రజా ప్రతినిధులకు సరైన పద్ధతి కాదూ..అంటూ ప్రశ్నించిన సి పి ఐ.. సి పి యమ్ వామపక్షాల నాయకులు.వక్తలు వామపక్ష నాయకులు మాట్లాడుతూ ఈ నియోజకవర్గంలో ఈ మండలంలో రెండు పడకల ఇండ్లు పొందిన వారి ఇండ్లు.. ఇండ్ల స్థలాలు..ఇలాగే లాక్కుని వేధిస్తున్నారా..ప్రక్కనే అనేక ఆక్రమణ స్థలాలు ఉన్నాయి.. కొందరికి గత వసూల్ దార్లు తప్పుడు పాసుపుస్తలు జారీ చేశారు వారు శుద్ధ పూసలా. అధికారపార్టీకీ అనుకూల దారులకు ఏ నిబంధనలు వర్తించవా.. అందుకేనా ఈ నిరుపేదల గుడిసెలు కూల్చేది.. వీరి రేకుల షెడ్లు కక్షతో తొలగిస్తే..ఇతర ప్రాంతాల రెండు పడకల లబ్ధిదారుల నివాస స్థలాలు..గృహాలు.. కూడా లాక్కుని..స్వాధీన పర్చుకోవాలి..లేనిచో ధర్మయుద్ధం..నిరసనలు చేయడం తథ్యం అంటూ ఆవేదనలు వ్యక్తం చేసిన వామపక్షాలు నాయకులు బాధిత ప్రజలు స్థానిక గ్రామస్తులు సామాజిక కార్యకర్తలు...ఈ కార్యక్రమంలో సి పి ఐ నాయకులు, లాల్ మియా, సి పి ఎం నాయకులు రామా లింగేశ్వర రావు, గ్రామ సిపిఎం శాఖా సభ్యులు సురేష్,నరేష్, గ్రామస్తులు, స్థానిక ప్రజలు, బాధిత మహిళలు,సామాజిక కార్యకర్తలు తదితరులు పాల్గొన్నాని అధికార పార్టీ ప్రజా ప్రతినిధుల నాయకుల నిరంకుశ విధానాలు యండగట్టే సమయం అసన్నమైనది అంటూ ఆవేదనలు వ్యక్తం చేశారు.

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలి..: ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు



జగిత్యాల, డిసెంబర్ 18 (ప్రజాపాలన ప్రతినిధి): సిపిఎస్ రద్దుకు ప్రత్యేక కమిటీ వేయాలి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు సంబంధించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ అధ్యక్షులు జాదవ్ వెంకట్రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన కరీంనగర్ జిల్లా శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఉద్యోగుల బదిలీలు పదోన్నతులకు కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వం వచ్చే సాధారణ ఎన్నికలలోపే బదిలీలు పదోన్నతులు మరియు సిపిఎస్ రద్దు గురించి ఒక ప్రత్యేక కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మన ఊరు మన బడి పథకం కింద గ్రామీణ ప్రాంతాల పాఠశాలలను ఎస్ఎస్సి వాడలలో ఉన్న పాఠశాలను ఆధునికరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు టైబెల్టులు అదే విధంగా ప్రతి పాఠశాలలకు కంప్యూటర్లు ల్యాప్టాప్ లు అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు విద్యార్థులకు సాంకేతిక విద్య ఆందేలాగా చూడాలని ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్య, కరీంనగర్ ఇన్చార్జి జయరాం నాయక్, నిర్మల్ జిల్లా అధ్యక్షుడు బి రాజేష్ నాయక్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాబ్ డ్రైవర్ల మూడవ వార్షికోత్సవ సభ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 18ప్రజాపాలన ప్రతినిధి: కోటి హైదరాబాద్: క్యాబ్ డ్రైవర్లను అసంఘటిత కార్మికులుగా గుర్తించాలని ఏఐటియుసి అనుబంధ సంస్థ తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దూపం అంజనేయులు కోరారు. బీసీ భవనం రెండవ ఫ్లోర్ హనుమాన్ టేక్రి కోటిలో ఏఐటియుసి అనుబంధ సంస్థ తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ మూడవ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లెపల్లి జగన్మోహన్ రెడ్డి, ఏఐటియుసి అనుబంధ సంస్థ తెలంగాణ డ్రైవర్స్, ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు దూపం అంజనేయులు హాజరై మాట్లాడారు. క్యాబ్ డ్రైవర్స్ అసోసియేషన్ సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఈ సమావేశంలో ఉత్తమ డ్రైవర్లుగా సేవా భారత 2022 అవార్డు ఆరుగురుని నియమించడం జరిగింది. జనరల్ సెక్రెటరీ చిట్యాల ప్రేమ్ చందర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ, సలహాదారులు ఈశ్వర్, ఇన్చార్జి రవికుమార్ గుప్తా, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీశైలం, ఇన్చార్జి రాసాని మధు, ఈ ఆరుగురు సేవాభారత్ 2022 వార్డుకు ఎంపికయ్యారు. లక్ష్మీనారాయణ, ప్రేమ్ చందర్ రెడ్డి, ఈశ్వర్, రవికుమార్ గుప్తా, శ్రీశైలం, మధు, మాట్లాడుతూ తమ సేవలు గుర్తించి మాకు మా ఆరుగురిని సేవా భారత్ అవార్డు అందజేసి సత్కరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. సేవాభారత్ అవార్డు ద్వారా మా బాధ్యతను మరింత పెంచిందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, ఈశ్వర్, శ్రీశైలం, మధు, ఇన్చార్జులు నాగబాబు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ వజ్రోత్సవ సంబురాల గోడపత్రిక ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 18ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగా ఉపాధ్యాయుల సమస్యల సాధనే ఊపిరిగా పురుడు పోసుకున్న రాష్ట్రోపాధ్యాయ సంఘం 75 వసంతాలు పూర్తిచేసుకుని వజ్రోత్సవ సంబురాలు జరుపుకోవడం శుభపరిణామమని గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంకటరమణా రెడ్డి అన్నారు. ఆదివారం తన నివాసంలో ఎస్టీయూ వజ్రోత్సవ వేడుకల పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల సాధనకు ఒక పక్క, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణకు మరోపక్క పాటుపడుతన్న సంఘం ఎస్టీయూనే అన్నారు. వృత్తిని దైవంగా భావించే నిబద్ధత గల కార్యకర్తలు గల సంఘం దేశ స్వాతంత్ర్యానికి ముందే పురుడు పోసుకున్నదని వారు గుర్తుచేశారు. ఇప్పుడున్న అన్ని సంఘాలకు మాతృ సంఘం ఎస్టీయూ నే అన్నారు. రాష్ట్ర వజ్రోత్సవ వేడుకలను ఈ నెల 24,25 వ తేదీలలో యం. ఇ రెడ్డి గార్డెన్స్, సుష్మా థియేటర్ సర్కిల్ వనస్థలిపురం లో నిర్వహించడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఎ ఐ ఎస్ టి ఎఫ్ భాద్యులు బ్రహ్మచారి, పరమేష, పురుషోత్తంరెడ్డి, భాస్కర్, జిల్లా నాయకులు పాండురంగారెడ్డి, శ్రీనివాసరావు, బాల మల్లేష్, శ్రీనివాస్, వెంకటయ్య, అశోక్, బాలకృష్ణ, నవీన్, మహేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి




ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 18ప్రజాపాలన ప్రతినిధి:సి ఐ టి యు 4వ రాష్ట్ర మహాసభలు డిసెంబర్ 21,22, 23 తేదీలో సిద్దిపేట లో జరనున్నాయి. ఈ మహాసభలను విజయవంతం చేయాలని నేడు మంచాల మండలం ఆరుట్ల లో వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది. 23 వ తేది మధ్యాహ్నం 1–:00 గంటలకు కార్మిక ప్రదర్శన – బహిరంగ సభ వుంటుంది. దీనికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ పోచమోని కృష్ణ కోరారు.

## కలప అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా



జన్నారం, డిసెంబర్ 18, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవల్ జోన్ పరిధిలో కడప అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘ ఏర్పాటు చేయడం జరిగిందని ఆదివారం జన్నారం ఎఫ్ ఆర్ వో ఉద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కవ్వాల్ టైగర్ జోన్ లోని జన్నారం ఆటో విజన్ లోని అడవిలో ఉన్న బేసిక్ క్యాంప్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. మండలంలోని కవ్వాల్ టైగర్ జోన్ లో ఉన్న జంతువులపై ప్రత్యేక నిల ఏర్పాటు చేయాలన్నారు. మండలంలోని కవ్వాల్ అటవీలో కలప స్మగ్గర్లపై ఉక్కు పాదం మోపమని తెలియజేశారు. మండలంలోని కవ్వల్ అడవిని రక్షించాలన్నారు.

## రాపా చర్చికి 20 కుర్చీల విరాళం

**మత సామరస్యం చాటుకున్న హిందూ దంపతులు**



మంచిర్యాల టౌన్, డిసెంబర్ 17, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా, హాజీపూర్ మండలం, ముల్కల గ్రామానికి చెందిన కోత్త పెల్లి శ్రీరామ్ మూర్తి – సంధ్య అనే హిందూ దంపతులు తమకు ( సాయి మోక్షజ్ఞ రాజు) కుమారుడు పుట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని ఆ గ్రామానికి చెందిన రాపా చర్చికి ఆదివారం 20 కుర్చీలు విరాళం అందజేసి మత సామరస్యాన్ని చాటుకున్నారు. దంపతుల నుంచి విరాళం స్వీకరించిన చర్చి పాస్టర్ సామెల్ మాట్లాడుతూ తోటి వారిపై ప్రేమ, దయ, సహాయ గుణం కలిగి ఉండటమే దైవత్వం అని అన్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మూర్తి – సంధ్యా దంపతులను స్థానిక క్రైస్తవ సోదరులు అభినందించారు.

## రవితేజ డైలాగులు వారసులకి ఎక్కడో తగుల్తున్నాయా?



మాస్ మహారాజా రవితేజ సినీ ప్రస్థానం గురించి చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరోగా ఎదిగిన వాడు. మెగాస్టార్ చిరంజీవి స్ఫూర్తితో నటుడయ్యాడు. ఆ తర్వాత అంతటి పేరు తెచ్చుకున్న నటుడాయన. నేచురల్ స్టార్ నాని.. విజయ్ దేవరకొండ లాంటి వారికి రవితేజ ఇనిస్పేరేషన్. అతన్ని స్ఫూర్తిగా తీసుకునే ఇండస్ట్రీలో ఎదిగారు ఇద్దరు. అటుపై రవితేజ...నాని..దేవరకొండ ముగ్గురు నేటి జనరేషన్ కి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఎలాంటి బ్యాకప్ లేకుండా పరిశ్రమలో ఎలా ఎదిగాలి అనడానికి ఆ ముగ్గురు నేటి తరానికి రోల్ మోడల్స్. అయితే ఈ మధ్య కాలంలో రవితేజ తన సినిమాల్లో సైతం తనని తాను వ్యక్తగతంగా ప్రొజక్ట్ చేసుకుంటున్నట్లు కనిపిస్తుంది. చెప్పడానికి అవి సినిమాలో ఆ సీన్ కి సింక్ అయ్యే డైలాగులే అయినా...అవి వారసులకు ఇంకెక్కడో తగులుతున్నట్లే కనిపిస్తుంది. ఇటీవలి కాలంలో రవితేజ నటించిన చాలా సినిమాల్లో తాను సొంతంగా ఎలాంటి సపోర్ట్ లేకుండా ఎదిగినవాడినంటూ సందర్భం వచ్చినప్పుడల్లా డైలాగ్ ల రూపంలో అనేస్తున్నాడు. క్రాక్ లో బ్యాక్ గ్రౌండ్ అనే పదం వినిపిస్తే రవితేజ విలన్ గ్యాంగ్ పై బాదేయడం...ఆ సినిమా కథ అంతా బ్యాక్ గ్రౌంట్ చుట్టూనే తిరుగుతుంది. రామారావు ఆన్ డ్యూటీ బెంగాల్ టైగర్ లోనూ ఇదే తరహాలో సెటైర్లు పేల్చారు. బెంగాల్ టైగర్ లో నేను సపోర్ట్ తో పైకి వచ్చినవాడిని కాదు డైలాగ్... రామారావులో లక్కుతో పైకి రాలేదు లాంటి డైలాగులున్నాయి. తాజాగా ధమాకా లో అదే తరహా డైలాగులతో మోతెక్కిస్తున్నాడు. వెనుకున్న వాళ్లను చూసుకుని ముందుకొచ్చిన వాడిని కాదురోయ్..వెనకెవడు లేకపోయినా ముందుకు రావొచ్చు అని ఎగ్జాంపుల్ సెట్ చేసిన వాడిని అన్నారు. ఇవన్నీ ఆయా సందర్భాల్లో వచ్చిన డైలాగులే అయినా తగలాల్సిన వాళ్లకి ఎక్కడో తగులుతున్నట్లే గుస గుస వినిపిస్తుంది. ఇలా వరుసగా రవితేజ సినిమాల్లో పరోక్షంగా టాలీవుడ్ వారసులపై సెటైర్లు వేస్తున్నారంటూ ఫిలిం సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారుతోంది. మరి రాజా ఇంటెన్షన్ ఏంటో? ఆ పెరుమాళ్లకే ఎరుక.

## కొత్త ఆలోచనతో అన్నపూర్ణ స్టూడియోస్..!




చెన్నై నుంచి తెలుగు సినీ పరిశ్రమని హైదరాబాద్ కి తీసుకు రావడం కోసం ఎన్.టి.ఆర్ ఏయన్నార్ లాంటి వారు చాలా కృషి చేశారు. మన దగ్గర స్టూడియోస్ లేకపోవడం వల్లే అక్కడ దాకా వెళ్లాల్సి వస్తుందని అనుకుని రామకృష్ణ అన్నపూర్ణ స్టూడియోస్ రూపొందించారు. సిటీ నడిబొడ్డున బంజారా హిల్స్ జూబ్లీ హిల్స్ ఏరియాలకు దగ్గరగా ఉండే అన్నపూర్ణ స్టూడియోస్ అంటే సినీ పరిశ్రమ అడ్డాగా చెప్పొచ్చు. అక్కడ సినిమాకు సంబంధించిన అన్ని పనులు జరుగుతుంటాయి. స్టార్ హీరో సినిమా దగ్గర నుంచి స్మాల్ బడ్జెట్ సినిమా వరకు అక్కడ అన్ని సౌకర్యాలు ఉంటాయి. షూటింగ్.. ఎడిటింగ్.. డబ్బింగ్.. ఈవెంట్స్.. ఇలా అన్నిటికీ అన్నపూర్ణ అందుబాటులో ఉంటుంది. కేవలం సినిమాలే కాదు ఎన్నో రకాల రియాలిటీ షోస్ కి కూడా అన్నపూర్ణ స్టూడియోస్ వేదిక అవుతుంది. సినీ స్టూడియో అన్ని రకాల సినిమా రిలేటెడ్ ఫెసిలిటీస్ అందిస్తుంది. అయితే ఇప్పుడు సరికొత్తగా మరో అడ్వాన్స్డ్ ఫిల్మ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ని ప్రవేశ పెడుతుంది. అదేంటి అంటే అన్నపూర్ణ స్టూడియోలో కొత్తగా స్టేట్ ఆఫ్ ది స్టార్ట్ ఎల్.ఈ.డి వర్చువల్ ప్రొడక్షన్ స్టేజ్ ని ఏర్పాటు చేస్తున్నారట. ఫ్యూచర్ ను దృష్టిలో పెట్టుకుని ఈ కొత్త పద్ధతిని తీసుకొస్తున్నారట.

## బుచ్చిబాబుకి ఇంకా వెయిటింగ్ తప్పేలా లేదు!

అన్ని అనుకున్నట్లు జరిగితే బుచ్చిబాబు సానా యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమాకు దర్శకత్వం వహించాలి. కానీ ఇప్పుడా కథ రామ్ చరణ్ వద్దకు వెళ్లడంతో? సీన్ రివర్స్ అయింది. ఎన్టీఆర్ కోసం బుచ్చిబాబు ఏడాదిన్నర కాలంగా వెయిట్ చేసాడు. తారక్ ని మాత్రమే తన కథలో ఇమేజినేషన్ చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో తారక్ హ్యాండ్ ఇవ్వడంతో ఆ ప్రాజెక్ట్ లోకి చరణ్ వచ్చి చేరారు. మరి చరణ్ తోనైనా ఈ సినిమా త్వరగా ప్రారంభం అవుతుందా? అంటే అదీ ఇప్పట్లో జరిగేలా కనిపించలేదు. చరణ్ కూడా తారక్ లానే గౌతమ్ తిన్ననూరికి హ్యాండ్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ముందు అతని దర్శకత్వంలో ప్రాజెక్ట్ ప్రకటించి అటుపై మళ్లీ యూటర్న్ తీసుకున్నాడు. ఈ సినిమాని యూవీ



క్రియేషన్స్ నిర్మించాలి. కానీ బుచ్చిబాబు-చరణ్ ప్రాజెక్ట్ ని మైత్రీమూవీ మేకర్స్...వృద్ధి సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. మరి యూవీ క్రియేషన్స్ పరిస్థితి ఏంటి? అంటే ఇక్కడ చరణ్ కి యూవీ మేలిక వేసినట్లు సమాచారం. చరణ్ కేటాయించిన డేట్లు ప్రకారం తమ సంస్థలో సినిమా పూర్తిచేసిన తర్వాత ఇతర బ్యానర్లో సినిమా చేయాలని అప్పట్లోనే కండీషన్ పెట్టిందిట. గౌతమ్ ఎగ్జిట్ అయినా ఇచ్చిన కమిట్ మెంట్ ప్రకారం ఏదో ఒక దర్శకుడితో తమ ప్రాజెక్ట్ పూర్తిచేసిన తర్వాతనే ఇతర బ్యానర్లో సినిమా చేసుకోవాల్సిందిగా ఇటీవలే మరోసారి విజ్ఞప్తి చేసారుట. ఈమేరకు చరణ్ కోసం సదరు సంస్థే ఓ అగ్ర దర్శకుడిని సెట్ చేసే పనిలో వున్నట్లు సమాచారం. మరి యూవీ కండీషన్ ప్రకారం చరణ్ ముందుకెళ్లాలని భావిస్తే గనుక బుచ్చి బాబు ఇంకా ఏడాదికి పైగానే వెయిట్ చేయాల్సిందే. శంకర్ సినిమా అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది రిలీజ్ అవుతుంది. రిలీజ్ తేదీని ఇంకా ప్రకటించని నేపథ్యంలో అదెప్పుడు రిలీజ్ అవుతుందో క్లారిటీ లేదు. శంకర్ సినిమా అంటే ఆలస్యమవ్వడానికి అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. అవన్నీ చూసుకుని చరణ్ యూవీ విషయంలో పాజిటివ్ గా ఉంటే? పట్టాలెక్కించి పూర్తి చేస్తాడు. ఈ సినిమాకు ఎలా లేదన్నా? పూర్తి చేసి రిలీజ్ చేయడానికి ఎనిమిది నెలలు సమయం పట్టే అవకాశం ఉంటుంది. ఆ లెక్కన బుచ్చిబాబు చరణ్ కోసం ఇంకెన్నినెలలు వెయిట్ చేయాలన్నది ఊహకే వదిలేయాలి.

## రణబీర్ తర్వాత కింగ్ ఖాన్ ఏసేశాడు!

బాలీవుడ్ స్టార్ హీరోల టోన్ మారింది. ముఖ్యంగా వారి ఆలోచనా దృక్పథం అనూహ్యంగా విస్తృతిని పెంచుకుంది. ఇటీవలి కాలంలో దక్షిణాది ప్రేక్షకులపై అనాలోచిత పొగడ్తలు పెరిగాయి. ఇక్కడి వారిని పొగడకపోతే గల్లా పెట్టె నిండదని భయం పట్టుకుంది. ఖాన్ లు కపూర్ లు రోషన్ లు ఎవరైనా ఇప్పుడు భయపడుతున్నారు. ఎందుకంటే పాన్ ఇండియా స్టార్ డమ్ అందకపోతే కేవలం దక్షిణాది హీరోలు మాత్రమే పాన్ ఇండియా హీరోలుగా వెలిగిపోతారు. ఇది సహించలేనిది. ఒకప్పుడు భారతదేశ సినిమా అంటే హిందీ పరిశ్రమ అని చెప్పుకున్నవాళ్లందరికీ ఇది నామోషీ. అందుకని ఇప్పుడు బాలీవుడ్ లో టోన్ మారింది. దక్షిణాది ప్రేక్షకులను పొగడాలసిన సన్నివేశం కనిపిస్తోంది. నిన్నమొన్నటి వరకూ తెలుగు ఆడియెన్ ని .. తమిళ ఆడియెన్ (టోటల్ అరవ బెల్ట్) ని పెద్దగా పట్టించుకోని హీరోలంతా ఇడ్లీ సాంబార్! అంటూ వెకిలిగా మాట్లాడినవారంతా ఇప్పుడు టోన్ మార్చారు. అసలు దక్షిణాది ప్రేక్షకులు లేనిదే తాము లేమని అంటున్నారు. బతకలేమని కూడా అనేట్టున్నారు. చూస్తుండగానే రణబీర్ కపూర్.. అక్షయ్ కుమార్.. సల్మాన్ ఖాన్.. వరుణ్ ధావన్ ఇలా అందరూ దక్షిణాది మార్కెట్ పై గ్రిప్ పెంచుకోవాలని కలలు గంటున్న వైనం కనిపిస్తోంది. ఇప్పటికే రణబీర్ నటించిన బ్రహ్మాస్త్ర- వరుణ్ ధావన్ నటించిన తోడేలు (బేధియా) పాన్ ఇండియా కేటగిరీలో విడుదలయ్యాయి. ఇరువురు హీరోలు సౌత్ లో టూటైర్ సిటీలకు ప్రచారానికి విచ్చేసి ఇక్కడి ఆడియెన్ ని పొగిడేశారు. ఇకపై హిందీ అగ్ర హీరోలంతా ఒకరొకరుగా క్యూ కట్టనున్నారు. ఈసారి కేవలం మెట్రో నగరాలకే పరిమితం అయిపోకుండా తెలుగు రాష్ట్రాల్లోని టూటైర్ సిటీలకు కూడా వచ్చి ప్రచారం చేసేందుకు వెనకాడరన్నది అర్థమవుతోంది. ఇప్పుడు కింగ్ ఖాన్ షారుఖ్ వంతు. అతడు వరుస ఫ్లాప్ల తర్వాత ఐదేళ్ల విరామం తీసుకున్నాడు. గ్యాప్ తీసుకున్నా ఇప్పుడు తెలివైన ప్రణాళికలతో భారీ విజన్ తో దూసుకొస్తున్నాడు. ఇటీవల వరుస సినిమాలతో ఘనమైన లైనప్ ను కలిగి ఉన్నాడు. ఖాన్ నటించిన పఠాన్ 25 జనవరి



2023న విడుదల కానుంది. ఈ భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ కి సిద్దార్థ్ ఆనంద్ దర్శకత్వం వహించారు. తాజాగా ఖాన్ ట్విట్టర్ లో అభిమానులతో ముచ్చటిస్తూ తెలుగు ప్రేక్షకులపై ప్రశంసలు కురిపించాడు. అతడు తన ప్రేమ పరిధిని దక్షిణాదికి విస్తరించాడు. తెలుగు ప్రేక్షకుల గురించి మాట్లాడమని ఒక ట్విట్టరాటీ ప్రశ్నించగా.. అత్యంత వీడియో అక్షరాస్యులు .. ఉత్తేజకరమైన సినిమా వీక్షకులు అని షారుఖ్ పొగిడేశారు. అతడి ఉద్దేశం సినిమా టీవీ యూట్యూబ్ లేదా ఇంకేదైనా విజువల్స్ ని వీక్షించేందుకు దక్షిణాదిన ఎక్కువ ఇష్టపడతారని అనుకోవచ్చు. దక్షిణాది సినీప్రియులు గొప్పవారు అని భావించవచ్చు. మొత్తానికి కింగ్ ఖాన్ తెలుగు ఆడియెన్ తో పాటు అరవతంబీలను బాగా అర్థం చేసుకున్నట్టే కనిపిస్తోంది. అందుకే ఇప్పుడు తమిళ ట్యాలెంటెడ్ డైరెక్టర్ అట్లీతో పని చేస్తున్నాడు. చెన్నయ్ ఎక్స్ ప్రెస్ మూవీ తర్వాత మళ్లీ ఇటువైపు పూర్తిగా దృష్టి సారించాడు.

## దిల్ రాజు ఈ లాజిక్ ఎలా మిస్సయ్యాడో?

టాలీవుడ్ లో గత కొంత కాలంగా దిల్ రాజు కు సినిమాల్లోనూ డిస్ట్రిబ్యూషన్ పరంగానూ తిరుగులేదన్నది తెలిసిందే. అయితే తాజాగా ఆయన అన్న మాటలు ఇప్పుడు ఆయనకు ఇబ్బంది కరంగా మారబోతున్నాయా అంటే అవుననే చర్చ సోషల్ మీడియా వేదికగా జరుగుతోంది. ఇంత చిన్న లాజిక్ ని దిల్ రాజు ఎలా మిస్సయ్యాడబ్బా? అనే చర్చ కూడా మొదలైంది. వివరాల్లోకి వెళితే..తాజాగా ఓ మీడియాతో మాట్లాడుతూ దిల్ రాజు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు మరింత వివాదంగా మారాయి. విజయ్ కోలీవుడ్ లో నెంబర్ వన్ అని అజిత్ కి మించిన క్రేజ్ విజయ్ సొంతమని అజిత్ సినిమాకి మించి



విజయ్ సినిమాకు థియేటర్లు కేటాయించాలంటూ అన్న మాటలు ఇప్పడు తమిళనాట సరికొత్త వివాదానికి తెర తీశాయి. తమిళంలో విజయ్ తో నేను నిర్మించిన వారీసు తో పాటు అజిత్ హీరోగా నటించిన సినిమా కూడా తమిళనాడులో రిలీజ్ అవుతోంది. అజిత్ తో పోలిస్తే విజయ్ అక్కడ నెంబర్ వన్ స్టార్. అక్కడ మొత్తం 800 థియేటర్స్ వున్నాయని విజయ్ సినిమాకు 400 థియేటర్స్ మాత్రమే ఇస్తామంటున్నారని తాను మాత్రం మరో 50 కావాలని అడుగుతున్నాను అన్నారు. అంటే అక్కడ అజిత్ కంటే విజయ్ పెద్ద స్టార్ కాబట్టి తాను మరో 50 థియేటర్లు కావాలని అడుగుతున్నానని దిల్ రాజు చెబుతున్నాడు. అంటే ఇక్కడ టాలీవుడ్ లోనూ విజయ్ పెద్ద స్టారే అని చెబుతున్నాడా?.. చిరంజీవి బాలయ్యలను మించిన స్టార్ విజయ్ అని దిల్ రాజు భావిస్తున్నాడా?.. అక్కడ విజయ్ పెద్ద స్టార్ అయినప్పుడు తెలుగు మార్కెట్ లో చిరు బాలయ్య పెద్ద స్టార్సే కదా? .. మరి ఈ చిన్న లాజిక్ ని దిల్ రాజు ఎందుకు మిస్సవుతున్నాడు? అని కామెంట్ లు చేస్తున్నారు. ఈ తతంగంపై ఇండస్ట్రీ వర్గాల నుంచే సెటైర్లు పడుతున్నాయట.

## ఆల్ రౌండర్ అడివి శేష్..!

అమెరికా సెటిల్డ్ ఫ్యామిలీ నుంచి వచ్చిన అడివి శేష్ సినిమాల మీద ఆసక్తితో ఇండియాకు వచ్చేశాడు. తనలోని రైటర్ ని నిద్రలేపి తన సినిమాలను తానే తీస్తూ వచ్చాడు. అయితే మొదట్లో అతన్ని ఎవరు పట్టించుకోలేదు. కానీ ఎప్పుడైతే క్షణం సినిమా వచ్చిందో అప్పటి నుంచి ఆడియన్స్ అటెన్షన్ ని పట్టేయగలిగాడు అడివి శేష్. క్షణం సినిమా అడివి శేష్ కెరీర్ ని టర్న్ తిప్పింది. ఇక అప్పటి నుంచి అతను వెనక్కి తిరిగి చూసుకోలేదు. యువ హీరోల్లో సొంత కథలతో దూసుకెళ్తున్న హీరోల్లో అడివి శేష్ ముందుంటాడు. రీసెంట్ గా రిలీజైన హిట్ 2తో డబుల్ హ్యాట్రిక్ సక్సెస్ లు అందుకున్న అడివి శేష్ తన నెక్ట్స్ సినిమా గూఢచారి సీక్వెల్ గూఢచారి 2తో రాబోతున్నాడు. ఆ సినిమా కూడా ప్రేక్షకుల అంచనాలకు తగినట్టుగానే ఉంటుందని అంటున్నారు. ఇక నేటితో 39వ వసంతంలోకి అడుగు పెడుతున్నారు అడివి శేష్. ఎలాగైనా సినిమాల్లో రాణించాలన్న ఆలోచనతో చిన్న చిన్న పాత్రలు చేస్తూ వచ్చాడు అడిగి శేష్. తన మొదటి సినిమా సొంతం అన్న సంగతి ఎంతమందికి తెలుసు.. సొంతం సినిమా నుంచి సినిమాల్లో తన ఇష్టాన్ని అలాగే కొనసాగిస్తూ ఇప్పుడు యంగ్ హీరోల్లో వన్ ఆఫ్ ది స్ట్రాంగ్ పిల్లర్ గా నిలబడ్డాడు అడివి శేష్. ప్రతి సినిమాతో ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించాలి అన్నదే అడివి శేష్ ప్రయత్నం ఉంటుంది. అందుకే అతని సక్సెస్ రేటు అలా ఉందని చెప్పొచ్చు. కెరీర్ మొదట్లో అతన్ని ప్రేక్షకులు నమ్మడానికి కొంత టైం తీసుకున్నారు కానీ క్షణం నుంచి అతను ఒక్కో మెట్టు ఎక్కుతూ సూపర్ క్రేజ్ తెచ్చుకున్నాడు. అడివి శేష్ సినిమా అంటే తప్పకుండా అందులో



కంటెంట్ ఉంటుంది అనేలా ప్రూవ్ చేసుకున్నాడు. అతను చేస్తున్న సినిమాలు అందుకుంటున్న విజయాలు అతన్ని మరింత స్ట్రాంగ్ గా మారేలా చేశాయి. ఇలానే రాబోయే రోజుల్లో మరెన్నో సూపర్ సక్సెస్ లు అందుకుని స్టార్ గా ఎదగాలని ఆశిద్దాం.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989